నేటి దినపత్రిక

# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

సోమవారం 09 డిసెంబర్ 2025 - పేజీలు 8






## ఏరియా వైద్యశాలకు

# నిర్లక్ష్యపు సుస్తీ

- వైద్యుల ఆధిపత్య పోరులో నలుగుతున్న రోగులు - వేధిస్తున్న స్టాఫ్ నర్సుల కొరత
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం - ఏరియా వైద్యశాల ప్రక్షాళన ఎప్పుడు?

సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :ఏరియా వైద్యశాలలో కాన్పుల సంఖ్యను పెంచి, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లను విజయవంతంగా నిర్వహిస్తూ, ఆరోగ్యశ్రీ నుండి కూడా ప్రోత్సాహక నగదు బహుమతి అందుకున్న డాక్టర్ సుమిత్ర అర్ధాంతరంగా ఎందుకు ఇక్కడి నుంచి.. వెళ్లిపోయింది?!. వైద్యశాలలోనే స్కానింగ్ నిర్వహించి పేద గర్భిణీలకు ఆర్థిక భారాన్ని తప్పించిన రేడియాలజిస్టును వేధించింది ఎవరు?... వైద్యశాలలో స్కానింగ్ చేయడం వల్ల బయట స్కానింగ్ సెంటర్లకు రిఫర్ చేసే పరిస్థితి లేకపోవడం ఎవరికి ఇబ్బందిగా మారింది..? రేడియాలజిస్ట్ మీ వైద్యశాలకు ఓ దండం అంటూ ఎలా వెళ్ళిపోయాడు..? రెండు నియోజకవర్గాలకు ఆలంబనగా ఉండే సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో వైద్య సేవలు, పనితీరు ఎందుకు ఇంత దయనీయంగా మారాయి?. తరచూ వివాదాలకు కారణమవుతున్న పరిస్థితులపై ప్రత్యేక కథనం.

**అర్ధాంతరంగా వెళ్లిపోయిన గైనకాలజిస్ట్**




ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో గైనకాలజిస్టు డాక్టర్ గా పని చేసిన సుమిత్ర అర్ధంత్రంగా వెళ్ళింది. పేద ప్రజలకు సేవ చేద్దామని వచ్చిన సుమిత్ర ఓక సీనియర్ డాక్టర్ వేధింపుల వల్ల వెళ్ళి పోయారన్న విషయం ఆసుపత్రిలో అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం.. ఆమె వైద్యశాలలో పని చేసిన సమయంలో ఎన్నో సాధారణ ప్రసవాలు, మరెన్నో సిజేరియన్ లు చేశారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ఆమె కు వచ్చిన ప్రోత్సహాక నగదును ఆమె ఖాతాలో జమ చేయాల్సి ఉండగా నేటికీ ఆసుపత్రి వర్గాలు జమ చేయకపోవటం గమనార్హం. వాస్తవంగా విధులు నిర్వహించిన డాక్టర్ మాని వేసి వెళ్లినా ఆమె పని చేసిన సమయంలో వచ్చిన ప్రోత్సహాక నగదును ఆమె ఖాతాలో తప్పక జమ చేయాలని చెబుతున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ లక్ష్మణరావు మాత్రం ఆమె మధ్యలో విధులు మాని వేసి వెళ్ళింది.. అందు వల్ల ఆరోగ్యశ్రీ డబ్బులు ఆమె ఖాతాలో జమ చేయలేదని చెబుతున్నారు. లక్షలాది రూపాయలు డబ్బులు ఉన్నాయా.. లేక దారి మళ్లించారా అనే విషయం

2 లో

**శాసనసభ్యులు హెచ్చరించినా మారని తీరు**

స్కానింగ్, రక్త పరీక్షలు బయటికి రాయవద్దని, రక్తం పాకెట్స్ కూడా బయటి నుంచి తెప్పించ వద్దని రాష్ట్ర విజిలెన్స్ అధికారి ఆసుపత్రి తనిఖీ సమయంలో వైద్యులకు స్పష్టం చేశారు.అయినను ఆసుపత్రి వైద్యులు తీరులో ఏ మాత్రం మార్పు రాలేదు. ఆసుపత్రిలో పరిస్థితులపై శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణ్ రావు పై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, పర్యవేక్షణ లోపం పై మండి పడ్డారు. అయినా ఆసుపత్రిలో ఏలాంటి మార్పు రాలేదు. ఇటీవల అచ్చంపేట మండలం నిండుజర్ల గ్రామానికి చెందిన పిన్నెబోయిన నాగలక్ష్మీ అక్టోబర్ నెలలో ప్రసవం నిమిత్తం ఆసుపత్రిలో చేరగా సకాలంలో వైద్యం అందకపోవడంతో బిడ్డకు ఉమ్మ నీరు పోయి శిశువు మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఇక్కడ డాక్టర్ల నిర్లక్ష్యం కొట్టవచ్చునట్లు కనిపిస్తోంది.



## కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి

# ఆరుద్రోత్సవం

- స్వామి వారి జ్యోతి దర్శనం, అభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మక క్షేత్రం కోటప్పకొండలో శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఘనంగా జరుగుతున్న ఆరుద్రోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి శిఖరంపై జ్యోతి దర్శనం వీక్షించి, తెల్లవారు జామున స్వామివారికి జరిగిన మహా అభిషేక కార్యక్రమంలో నరస

2 లో



వివరాలు 2వ పేజీలో..

## పోలీసులు అదుపులో

# దొంగ బాబా

## తెలుగు భాషా పరిరక్షణకు

# అందరూ కృషి చేయాలి

- తెలుగు, సంస్కృత ఆకాడమీ చైర్మన్ ఆర్.డి.విల్సన్, శరత్ చంద్ర



3 లో

# మహామనిషి బొల్లిముంత

- రచనల ద్వారా సామాజిక మార్పుకు కృషి - బొల్లిముంత పురస్కార గ్రహీత బ్రహ్మానందం
- తెనాలిలో ముగిసిన బొల్లిముంత తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవాలు



# కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి ఆరుద్రోత్సవం

– స్వామి వారి జ్యోతి దర్శనం, అభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



మొదటి పేజీ తరువాయి

రావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. సాంస్కృ తిక కార్యక్రమాల నిర్వహించారు. కళాకారులు విద్యా ర్థులు నృత్య ప్రదర్శన చేశారు. ప్రదర్శన లు ఎమ్మెల్యే ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఆరుద్రోత్సవం అంటే కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదు, ఇది మానవ జీవితంలో ఆధ్యాత్మిక జాగృతికి, శివత త్వ బోధకు ప్రతీక. మార్గశిర మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున శివుడు నటరాజ స్వరూపుడిగా ఆనంద తాండవం చేసిన పవిత్ర దినం ఇది. ఈ రోజున స్వామివారికి అభిషేకం చేస్తే వెయ్యి కార్తీక మాసాలు అభిషేకం చేసినంత ఫలితం కలుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి క్షేత్రం త్రేతాయుగం నుంచి ప్రసిద్ధి చెందిన మహా పుణ్యక్షేత్రం. ఇక్కడి శిఖరంపై ఆరుద్ర నక్షత్రం రోజున కనిపించే జ్యోతి దర్శనం అపూర్వమైన దైవాను గ్రహాన్ని సూచిస్తుంది. లక్షలాది భక్తులు ఈ జ్యోతిని దర్శించుకుని ధన్యులవుతారు. ఈ రోజున స్వామి వారికి చేసే అభిషేకం, రుద్ర పారాయణం మన జీవితంలోని అన్ని దోషాలను పరిహరించి, ఆరోగ్యం, ఐశ్వర్యం, మోక్షం ప్రసాదిస్తాయి. జ్యోతి దర్శనం చేసుకుని, స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో భాగ్యంగా భావిస్తున్నాను. నరసరావుపేట నియోజకవర్గ ప్రజల తరపున స్వామివారిని ప్రార్థిస్తున్నాను ప్రజలందరికీ అందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని, మన ప్రాంతంలో సమృద్ధి, శాంతి నెలకొనాలని కోరుకుంటున్నాను. కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఏరియా వైద్యశాలకు నిర్లక్ష్యపు సుస్తీ

మొదటి పేజీ తరువాయి

చర్చనీయాంశంగా మారింది. ఐదు ఆరు మాసాల క్రితం ఆసుపత్రి లో మరో గైనిక్ కూడా విధులు నుండి తప్పుకోవాలని సెలవు పెట్టగా స్థానిక శాసనసభ్యులు సూచన మేరకు విధుల్లో చేరి తమ విధులు నిర్వహిస్తున్నారు. సాధారణ ప్రసవాలు ఎక్కువగా ఆమె చేస్తున్నారు.

## రేడియాలజిస్ట్‌కు తప్పని వేధింపులు

ఆసుపత్రికి వచ్చే పేద వర్గాలకు చెందిన గర్భిణులకు స్కానిగ్ తీసేందుకు ప్రభుత్వం రేడియాలజిస్ట్ ను ని నియమించింది. దీని వల్ల గర్భిణులు ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ లకు వెళ్ళే బాధ తప్పింది. దీంతో గర్భిణులకు స్కానిగ్ లు ఎక్కువగా రాసి బయటి స్కానింగ్లకు పంపించే డబ్బులు సంపాదించే ఒక వైద్యురాలి ఆదాయం కుంటుపడటంతో రేడియాలజిస్ట్ పై వేదింపులు మొదలయ్యాయి. దీంతో ఆ రేడియాలజిస్ట్ విధుల నుండి మానుకొని మీ వైద్యశాలకో దండం అంటూ వెళ్లిపోయారు. వైద్యశాలలో రక్త పరీక్షలు, స్కానింగ్ లు, రక్తాన్ని ప్రైవేటు సెంటర్ కు పంపించి రోగుల వద్ద సొమ్ము చేసుకుంటున్నారు. ఒక డాక్టర్ స్కానింగ్ సెంటర్ కు ఫోన్ చేసి నెల నెల ఎవరు స్కానింగ్ లు ఎక్కువగా రాస్తున్నారు అనే సమాచారం కోరటం విశేషం. తన కంటే మిగిలిన డాక్టర్ లు ఎక్కువగా స్కానింగ్ లు రాసి సంపాదించుకున్నారనే అపోహతో ఆమె వివరాలు తెలుసుకుంది. మిగిలిన వైద్యులు కంటే ఆమె కే ఎక్కువ ఆదాయం వస్తుందని తెలుసుకొని సంతోషపడింది.

## ముగ్గురు స్టాఫ్ నర్స్ లకు ఒక్కరే విధుల్లో..

వైద్యశాలలో నవజాత శిశువుల స్థిరీకరణ విభాగంలో నలుగురు స్టాప్ నర్సులు అవసరం కాగా ఒక్కరే ఉన్నారు. ముగ్గురు స్టాఫ్ నర్సులు లేకపోవటం ఉన్న వారిపై అదనపు భారం పడుతోంది. ప్రసవం సమయంలో పిల్లల డాక్టర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. కానీ ఆ విధంగా లేకపోవటం రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పుట్టిన పిల్లలను తీసుకొని ప్రవేట్ వైద్యశాలల వైపు పరుగులు తిస్తున్నారు. ఆసుపత్రిలోఉన్న ఇరువురి స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్ పై ఇతర ప్రాంతాలకు పంపించారు. దీని వల్ల మిగిలిన సిబ్బంది పై అదనపు భారం పడుతోంది. ఆసుపత్రిలో పని చేస్తున్న ఒక డాక్టర్ ఆధిపత్య ధోరణి వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయనీ బహిరంగంగా చర్చించుకుంటున్నారు.జిల్లా,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి ఆసుపత్రిని ప్రక్షాళనపై చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## స్టాఫ్ నర్సుల కొరత వాస్తవమే



వైద్యురాలు మధ్యలో మానేసి వెళ్లడంతోనే ప్రోత్సాహక నగదు ఆమె ఖాతాలో జమ చేయలేదు.స్టాఫ్ నర్సులు కొరత ఉన్న మాట వాస్తవమేనని, మరో ఇరువురు స్టాఫ్ నర్సులు డిప్యుటేషన్ పై ఇతర ప్రాంతాలకు వెళ్ళారు. వైద్య సేవలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

– సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మణ్ రావు

# పోలీసులు అదుపులో దొంగ బాబా




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** అమాయకులైన ప్రజలను మంత్ర తంత్రాలతో మోసం చేస్తూ లక్షలాది రూపాయలను వసూలు చేసి విలాసవంతమైన జీవితం గడుపుతున్న దొంగ బాజీ బాబాను పిడుగురాళ్ల పోలీసులు అదుపులోకి తీసుకోవటం జరిగింది. పిడుగురాళ్ల సుందరయ్య కాలనీకి చెందిన అమరలింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు షేక్ బాజీ బాబు అనే బాబా నూ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారణ జరుపుతున్నారు. అమరలింగయ్యఆరోగ్యం సరిగా లేకపోవడంతో, బాబాను ఆశ్రయించడం జరిగింది. ఇంటిని పరిశీలించిన అనంతరం శాంతి పూజలు నిర్వహించాలని తెలిపినట్లు, అదేవిధంగా కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలో తమ స్వాధీనంలో ఉన్న సాగు భూమిలో గుప్త నిధులు ఉన్నాయని వాటిని వెలికి తీసేందుకు తాంత్రిక విద్యలు తెలిసిన సిద్ధాంతిని పిలిపించ వలసి ఉందని . దానికి భారీగా ఖర్చు అవుతుందని తగినన్ని నిధులు సమకూర్చుకోమని సూచించడం జరిగింది. బాధితుడికి నిధులు సమ కూరక పోవటంతో వ్యవసాయ భూమిని బాజీ బాబు బ్యాంకు లో తనఖా పెట్టించి సుమారు 20 లక్షలు తీసుకున్నట్లు తెలిపారు. రుణం వచ్చిన మొత్తంలో నిధులు వెలికితీత కు, ఆరోగ్య సమస్యలు మెరుగుపరచేందుకు పూజల కు నమ్మబలికి 18 లక్షలు షేక్ బాజీ బాబు తీసుకోవడం జరిగింది. అమరలింగయ్య ఆరోగ్యంకుదుటపడకపోవడం, తన పొలంలోగుప్తనిధులు వెలికి తీయటంలో మోసం జరిగినట్లు గుర్తించిన బాధితుడు సహచరుల సూచనల మేరకుపిడుగురాళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కేసు వెలుగులోకి రావటంతో మరి కొంతమంది బాధితులు మీడియా ప్రతినిధులకు తాము కూడా మోసపోయామని పేర్కొనటం జరిగింది. అందులో ముఖ్యంగా మాచవరం మండలం తురకపాలెం గ్రామానికి చెందిన షేక్ బాషా అనే వ్యక్తికి ఇంటి వాస్తు, క్షుద్ర పూజలు, ఆరోగ్య సమస్యలు కుదుటపరుస్తానని, ధనవంతుడను చేస్తానని ఆశపెట్టి సుమారు ఒక లక్ష 35వేల రూపాయలు బాజీ బాబు మోసం చేసినట్లు మీడియా ప్రతినిధులకు తెలపటం జరిగింది. దొంగ బాబా అవతారం ఎత్తిన బాజీ బాబు విలాసవంతమైన జీవితం గడుపుతూ లక్షలాది రూపాయలు వెచ్చించి కారులు కొనటం జరిగింది. గతంలో బాజీ బాబు కొండమోడు సమీపంలోని మహేంద్ర షో రూమ్ లో సేల్స్ మెన్ గా పనిచేశాడు. పిడుగురాళ్ల మున్సిపాలిటీలో తాత్కాలిక ఉద్యోగిగా కొంతకాలం పని చేశాడు. అతి తక్కువ కాలంలో ధనవంతుడు కావాలనే ఆశతో ఈ గుప్త నిధుల వేటలో అమాయకులను మోసం చేయటం, డబ్బు సంపాదించటం ప్రధాన లక్ష్యంగా జీవిస్తున్నాడు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా అనేక మందిని షేక్ బాజీ బాబు మోసగించి లక్షలాది రూపాయలు సంపాదించినట్లు విశ్వసినీయ సమాచారం. దీనిపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు పూర్తిస్థాయి దర్యాప్తు జలిపినట్లైతే అనూహ్యమైన విషయాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు భావిస్తున్నారు.

# రైతును రాజుగా చూడాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయం

– రైతు గెలవాలి – వ్యవసాయం నిలవాలనేదే తెలుగు రైతు నినాదం
– వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి
– మంగళగిరిలో రాష్ట్రస్థాయి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ల ఆత్మీయ సమ్మేళనం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** రైతును రాజుగా చూడాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయమని వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి నగరంలోని ఆర్ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్ ఆవరణలో ఆదివారం రాష్ట్రస్థాయి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ నియామకాలపై సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , రాష్ట్ర ఐటీ, విద్యాశాఖాల మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెం నాయుడుకు అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతును రాజుగా చూడాలన్నదే సీఎం చంద్రబాబు ఆలోచన అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు గెలవాలి –వ్యవసాయం నిలవాలి అనేది తెలుగు రైతు నినాదమని, ఆ నినాదాన్ని నూరు శాతం అమలు జరపడమే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పంచసూత్ర కార్యక్రమం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే ప్రక్రియ కు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా రైతన్న మీకోసం అంటూ గత నెల నవంబర్ 24 నుంచి ఈనెల మూడవ తేదీ వరకు ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. రైతాంగం ఇళ్ళ ముంగిటకు వెళ్లి వ్యవసాయంలో తీసుకోవలసిన మెలుకువలను వివరించడంతోపాటు ప్రభుత్వం రైతులకు అందించే ప్రోత్సాహకాలను వివరించడం జరిగిందన్నారు. రైతుల యొక్క ఆలోచనలు, కోరికలకు అనుగుణంగా వ్యవసాయాన్ని గౌరవప్రదమైన వృత్తిగా, లాభసాటి వృత్తిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ఆహారపు అలవాట్లు మారుతున్నాయని, మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ప్రకృతి



సేద్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. మొదటి ప్రాధాన్యతా క్రమంలో ప్రకృతి వ్యవసాయం, రెండో ప్రాధాన్యతా క్రమంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. తద్వారా నాణ్యమైన పంట ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్లు గ్రామ గ్రామాన సదస్సులు నిర్వహించి భవిష్యత్తులో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేటువంటి ప్రక్రియను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు గుంటూరు జిల్లా అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, మంగళగిరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ ఉన్నం ఝాన్సీ, లతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలువురు మార్కెట్ యార్డ్ చైర్మన్లు పాల్గొన్నారు.

# ఎకోపార్క్‌లో ఆట వస్తువులకు తుప్పు





- ప్రమాదకరంగా జారుడు బల్లులు
- విరిగిన ఊయల
- ఫైబర్ జారుడు బల్లలు ఏర్పాటు చేయించాలని మంత్రి లోకేష్‌కు వినతి



**మంగళగిరి, మేజర్ న్యూస్:** అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మంగళగిరి ఎకో పార్క్ లోని చిన్నారుల ఆట వస్తువులు తుప్పు పట్టి ప్రమాద భరితంగా మారాయి. కాల క్రమేణా పిల్లల ఆటవస్తువులు తుప్పు పట్టి ప్రమాదకరంగా మారినా అధికారులు పట్టించుకోవడంలేదని చిన్నారుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి వెంబడి సుమారు సుమారు 20 హెక్టార్ల విస్తీర్ణంలో ఎకో పార్క్ ను ఏర్పాటు చేశారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పచ్చని చెట్లు, మైదానాలతో సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇందులో పిల్లల పార్క్ ప్రత్యేకతను కలిగి ఉంది. పిల్లలు ఆడుకునేందుకు వివిధ రకాల ఆట వస్తువులు ఏర్పాటు చేశారు. పెద్దలు సేద తీరేందుకు పార్కులో చెట్లు, పచ్చికతో అందంగా తీర్చిదిద్దారు. కాలక్రమేణా పార్కు నిర్వహణపై అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. మంగళగిరిలో వేంచేసియున్న శ్రీపానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించే యాత్రికుల్లో అడవులు, పర్యావరణం గురించి అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా గత మూడేళ్ల క్రితం ఎకో పార్క్ ను ఏర్పాటు చేశారు. కొండ చుట్టూ 2.8 కిలోమీటర్ల పొడవైన వాకింగ్ ట్రాక్ నిర్మించడంతోపాటు రెండు ట్రెక్కింగ్ మార్గాలను ఏర్పాటు చేశారు. సందర్శకులు నానాటికీ పెరుగుతుండటంతో ఎకోపార్క్ ఆవరణలో వాష్ రూమ్ లు, విశ్రాంతి కేంద్రాలు, ఓపెన్ జిమ్, యోగా సెంటర్ తో పాటు ప్రాథమిక సౌకర్యాలను సైతం ఏర్పాటు చేశారు. అయితే పార్కు ఆవరణలో చిన్నారులు ఆడుకునే ఆట వస్తువులు తుప్పుపట్టి ప్రమాదకరంగా మారాయి. చిన్నారులు ఊగే ఊయల విరిగిపోయింది. జారుడు బల్లలు తుప్పు పట్టిన కారణంగా గమనించకుండా ఎక్కిన చిన్నారుల కాళ్లు, చేతులు గీసుకుపోయి రక్త గాయాల భారిన పడుతున్నారు. జారుడు బల్లల కింది భాగంలో భూమిపై మొన తేలిన రాళ్ల కారణంగా పై నుంచి జారుతూ కిందికి వచ్చిన చిన్నారులు తరచూ గాయాల భారిన పడుతున్నారు. తుప్పు పట్టిన జారుడు బల్లల స్థానంలో ఫైబర్ జారుడు బల్లలను ఏర్పాటు చేయడంతో పాటు చిన్నారులు గాయపడ కుండా జారుడు బల్లల దిగువ భాగంలో ఇసుక ను పోయించాలని పలువురు తల్లిదండ్రులు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ను కోరుతున్నారు.

# ఈనెల 15న హిందూ మహా సమ్మేళనం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన మంగళగిరిలో గడపలోనే కులం... గడప దాటితే హిందువులం... అనే నినాదంతో హిందూ మహా సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం నగరంలోని చేనేత ప్రముఖులు అందే వెంకటేశ్వరరావు నివాసంలో వివిధ సామాజిక ధార్మిక సంఘాల ప్రతినిధుల చేతుల మీదుగా హిందూ మహాసమ్మేళనం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రముఖ బిల్డర్ పితాళ్ల మస్తాన్ రావు మాట్లాడుతూ... నేడు హిందూ సమాజం కులాల వారీగా విడిపోయిందని, కుల వివక్షతను నిర్మూలించి హిందువులంతా ఒక్కటే అనే భావన కలిగించేందుకు హిందూ మహాసమ్మేళనాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పురాతన కాలం నుంచి పరిశీలిస్తే వృత్తుల వారీగా కులాలు ఉన్నాయే గానీ, వర్ణాలు, జాతులుగా లేవన్నారు. వేదాలు ఉపనిషత్తుల్లో ఎక్కడా కుల ప్రస్తావన లేదని, వర్ణ ప్రస్తావన ఉందన్నారు. అది కూడా మనిషి గుణాన్ని బట్టి ఉండే కానీ, పుట్టుకను బట్టి లేదన్నారు. ఈ నెల 15వ తేదీ సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు నగరంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం సమీపంలోని సత్రంలో జరిగే హిందూ మహా సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ మహా సమ్మేళనం నిర్వాహక సమితి కార్యదర్శి మునగాల వెంకటేశ్వరరావు, కోశాధికారి బాలకృష్ణ, వివిధ సామాజిక ధార్మిక సంఘాల ప్రతినిధులు గాదంశెట్టి సుజాత, మేకల మోహనరావు, ఊట్ల పాల శ్రీనివాసరావు, వాకా మాధవరావు, పందేటి సాంబశివరావు, మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ శ్రేష్టి, వడ్లమూడి శ్రీనివాసరావు, సింహాద్రి శ్రీనివాసరెడ్డి, ఫణిదపు శ్రీను, గండికోట అచ్చియ్య, అచ్యుత్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం




**తెనాలి, మేజర్ న్యూస్ :** చుండూరు మండలం దుండిపాలెం పంచాయతీ ఆఫీస్ వద్ద రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం, రోటరీ చారిటబుల్ ట్రస్ట్, ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారు సంయుక్తముగా నల్లమోతు మృత్యుంజయ ప్రసాద్, సుచేత(యుఎస్ఏ) సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఆదివారం ఏర్పాటు చేశారు. క్లబ్బు అధ్యక్ష కార్యదర్శుల నల్లూరి వెంకటేశ్వరరావు, గుమ్మడి వెంకటనారాయణ పర్యవేక్షణలో గ్రామ అధ్యక్షుడు వెంకటరెడ్డి, రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, జోనల్ సెక్రెటరీ గుత్తా వెంకటరత్నంలు ప్రారంభించారు. కార్యక్రమంలో డిస్టిక్ క్యాబినెట్ కన్నెగంటి మురళీకృష్ణ, పావులూరి రాంబాబు, మల్లాది అర్జున, బత్తుల వెంకటేశ్వరరావు, చుండూరు మండలం ఎంపీటీసీ నాగేందర్ రెడ్డి,ఎల్వి ప్రసాద్ సిబ్బంది వై వెంకట్, డి సరళ, వి. మాధవి, డి. జ్యోతి, ఎ. స్రవంతి, ఇంట్రాక్ క్లబ్ సభ్యులు అఖిల్, పార్థ వెంకట్, గోపికృష్ణ, యోసెస్ , చేతన్ తదితరులు పాల్గొన్నారు. 130 మందికి కళ్ళు పరీక్షలు నిర్వహించారు. శుక్లాలు ఆపరేషన్ అవసరమైన వారిని మంగళవారం ఎల్.వి ప్రసాద్ హాస్పిటల్ గూడవల్లి తీసుకుని వెళ్లి శుక్లాలు ఆపరేషన్లు ఉచితముగా చేస్తామని చెప్పారు.



# పూర్వ విద్యార్థుల వన సమారాధన

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి డీబీఎన్ గార్డెన్ లో ఆదివారం మంగళగిరి సీకే హైస్కూల్ లో 1982- 83 సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఐదవ వన సమారాధన కార్యక్రమం జరిగింది. వివిధ ప్రాంతాల్లో వివిధ వృత్తులు, వ్యాపారాలు, ఉద్యోగాలలో స్థిరపడిన 42 సంవత్సరాల క్రితం నాటి బాల్య మిత్రులు ఒకచోటకు చేరి, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ, ఆనందోత్సవాలతో గడిపారు. ఈ సందర్భంగా వీజే విద్యాసంస్థల డైరెక్టర్, పూర్వ విద్యార్థి ప్రగడ రాజశేఖర్ మాట్లాడారు. నాటి మధురస్మృతులు, జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ మళ్లీ జీవితంలో నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్ళటానికి పూర్వ విద్యార్థుల కలయిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అందరూ రకరకాల వృత్తులు, ఉద్యోగాలాల్లో స్థిరపడి ఉన్నారని, ఒకరికి ఒకరు చేదోడు వాదోడుగా ఉపయోగపడటానికి ఇది ఒక వేదికగా ఉందన్నారు. భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలు, విద్య నేర్చుకున్న విద్యాలయం అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని సమావేశం నిర్ణయించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోవాడ దుర్గారావు, జగన్నాథం పార్థసారథి, కే చంద్రశేఖర్, కమతం శ్రీను, మునగపాటి సీతయ్య, గద్దె రత్నాకర్, మంద్రు శ్రీనివాసరావు, యేమినేని సాంబశివరావు, సింహాద్రి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా పరిరక్షణకు
# అందరూ కృషి చేయాలి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** తెలుగు భాషా పరిరక్షణ కోసం అందరూ కృషి చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ , ఉషా గ్రూప్ ఆఫ్ మ్యాగజైన్స్ అధినేత, ఎడిటర్ ఆర్. డి. విల్సన్ ఉద్ఘోషించారు. శనివారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభ లో ప్రముఖ రచయిత్రి, రేడియో నాటికల ప్రయోక్త అత్తలూరి విజయ లక్ష్మి స్వర్ణోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొని ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన తన ఉపన్యాసం కొనసాగిస్తూ ఆంగ్ల భాషా వ్యామోహం లో పడి మాతృ భాషను మనం చంపుకుంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. మన ఇంట్లో పిల్లలకు మాతృ భాష మీద మమకారం పెంచడం లేదు అన్నారు. ఇంగ్లీష్ మీడియం చదువుల వల్ల భాష అంతరించ బోయ్యే శిలాజం గా మారిపోయింది అన్నారు. ఇప్పుడు మాతృ భాష పరిరక్షణ సమాజం బాధ్యత గా మారిపోయింది అన్నారు.ప్రతి ఇంట్లో తెలుగు పత్రిక లు ఉండాలి అన్నారు.పత్రిక లు మూసి వేయడం ద్వారా సాహిత్య సంక్షోభం జరిగింది అన్నారు. రేపటి తరానికి వారధి సాహిత్యమే అన్నారు. మానవ సంబంధాలను ఆవిష్కరణ చెయ్యడం లోనూ.. రేపటి ప్రపంచం ను విలువలతో కొనసాగించడం లోనూ సాహిత్యం ప్రధాన పాత్ర పోషిస్తుంది అని అన్నారు. ఈ నేపథ్యంలో సాహితీ సంపద సృష్టించడం లో అగ్ర గామిగా వున్న అత్తాలూరి విజయ లక్ష్మి కృషి అపురూపం అన్నారు. గత 50 ఏళ్లుగా ఆమె చేసిన సాహితీ సేవ కు మరింత గుర్తి%శీ%పు రావాలని అన్నారు. వందకు పైగా రేడియో నాటికలు, వందలాది కథలూ నవలలు రాయడం మాములు విషయం కాదు అన్నారు. మారుతున్న సమాజ పోకడలు గురించి ఎప్పటికప్పుడు ఆమె అప్రమత్తం చేస్తూనే వున్నారు అన్నారు.తెలుగు, సంస్కృత ఆకాడమీ ద్వారా సాహిత్యం, వైజ్ఞానికి అంశాలు మేళవిస్తూ ఒక మాస పత్రికను తీసుకొని రానున్నాం అన్నారు. జాతీయ సమగ్రతను పెంపొందించడానికి సంస్కృత భాష ఉపయోగపడుతుందని అన్నారు. పూర్వీకుల సాహిత్యం బద్ర పరచడానికి మళ్ళీ ముద్రణ చేస్తున్నాం అన్నారు. ఈ వరస లో శ్రీ శ్రీ, తిలక్, చలం, కృష్ణ శాస్త్రి, చాసో వంటి పుస్తకాలు తగు రాయల్టీ వారి కుటుంబం కి ఇచ్చి ముద్రిస్తాం అన్నారు. అదే విధంగా డిజిటల్ పర్మేట్ లో కూడా సాహిత్యం నిక్షిప్తం చేస్తా%శీ% అన్నారు. సంస్కృతంలోని పలు గ్రంథాలను తిరిగి ముద్రిస్తాం అన్నారు. సభకు దూరదర్శన్ పూర్వ అధికారి ఓలేటి పార్వతిశం అధ్యక్షత వహించారు. సభ లో మాజీ ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ సంచాలకులు డి. విజయ భాస్కర్,వంశీ సంస్థ అధ్యక్షులు రామరాజు,సినీ దర్శకులు వి. ఎన్ ఆదిత్య,తానా(అమెరికా ) అంతర్జాల కార్యక్రమాల ప్రయోక్త తోటకూరి ప్రసాద్, రాంకీ ఫౌండేషన్ అధినేత రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు మొత్తం మహిళా కళా కారులతో "మహారాణి "అనే నాటిక ప్రదర్శించారు.శ్రీజా దర్శకత్వం లో ప్రముఖ రచయిత్రి సరస్వతి కరవది, సర్వ మంగళ గౌరి, సుందరీ నాగమణి తదితరులు నాటకాన్ని రక్తి కట్టించారు. సోషల్ మీడియా పోకడలు ఈ నాటికలో వ్య%శీ%గ్యంగా. హాస్యం రంగరించి ప్రదర్శించారు.

### సాహితీ సామ్రాగ్ని

50 ఏళ్లుగా అత్తాలూరి విజయలక్ష్మి సాహితీ లోకం చేస్తున్న కృషి కి గుర్తింపు గా సాహితీ సామ్రాగ్ని అనే బిరుదును వంశీ సంస్థ ప్రకటించింది. కాగా అత్తాలూరి అనసూయ, కామకోటి రాఘవ రావు స్మారక పురస్కారాలు కళ్యాణి, మల్లాది రమణకి ఇవ్వడం జరిగింది. సభలో లేఖిని సంస్థ సభ్యులు పాల్గొన్నారు

# హిందూ సమాజ ఐక్యత అవసరం


## - శ్రీ స్వామీజీ మెళ్ళ చెరువు సుబ్రమణ్య శర్మ



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** హిందూ సమాజ ఐక్యత అవసరమని, ప్రతి పౌరడు భారతీయ మూలాలను అర్ధం చేసుకుని హిందూ ధర్మాన్ని పాటించాలని శ్రీ స్వామీజీ మెళ్ళ చెరువు సుబ్రమణ్య శర్మ ఉద్ఘాటించారు. స్థానిక ఎన్జీవో కాలనీలోని మెట్టు అంజిరెడ్డి కళ్యాణ మండపంలో హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి 1050 మంది హిందూ బంధువులు హాజరయ్యారు. ప్రముఖ వక్తలుగా శ్రీ స్వామీజీ మెళ్ళ చెరువు సుబ్రమణ్య శర్మ, బీజేపీ రాష్ట్ర నాయకురాలు యామిని శర్మ, ఆర్.ఎస్.ఎస్ ఆంధ్రప్రదేశ్ మీడియా విభాగ ఇంచార్జ్ అవ్వరు శ్రీనివాస్, విభాగ్ భౌద్ధిక ప్రముఖ కలగా శ్రీనివాసరావు పాల్గొన్నారు. యామిని శర్మ మాట్లాడుతూ సమాజంలో వివక్షతలను తొలగించి సమానత, సమరసతతో జీవించాలన్నారు. కుటుంబ విలువలను పిల్లలకు అందించడంలో మహిళల భూమిక ముఖ్యమని చెప్పారు. ఆర్.ఎస్.ఎస్ నేత శ్రీనివాస్ కులవృత్తుల్లోకి ప్రవేశిస్తున్న బయటివారి కారణంగా హిందూ జీవన విధానంపై వస్తున్న ప్రభావాలను వివరించారు. లవ్ జిహాద్ వంటి ప్రమాదాలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తరువాత విజేత స్కూల్ చెరుకూరి శ్రీహరి, ఆడకా శ్రీను, మహేశ్వరానంద, బాలస్వామి, శైలజమ్మ, చావల కోటేశ్వరరావు, అడప శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. దేవాలయాలలో మర్యాదపూర్వక దుస్తులు, శీలవంతమైన నడవడిక పాటించాల్సిన అవసరాన్ని వారు రేకెత్తించారు. చివరిగా కలగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం 100 ఏళ్లుగా హిందూ రక్షణలో చేస్తున్న సేవలను వివరించారు. దేశంలోనూ, విదేశాల్లోనూ సంఘ విస్తరణ హిందూ సమాజ శక్తివంతతకు సూచిక అని పేర్కొన్నారు. శాఖలు బలంగా ఉన్న చోట హిందువులు రక్షితంగా ఉన్నారని, శాఖలు లేని ప్రాంతాల్లో సమస్యలు తీవ్రమని చెప్పారు.కార్యక్రమంలో క్విజ్, సాంస్కృతిక ప్రదర్శనలు, ఏకపాత్రాభినయం, భరతనాట్యం ఆకట్టుకున్నాయి. చివరిలో సత్కారాలు, ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది. వేదిక నిర్వహణ డాక్టర్ రాధాకృష్ణ అంకరాజు, నాగేశ్వరరావు, ఏ.వి. రమణమూర్తి నిర్వహించగా, ప్రచార బాధ్యతలు అంకయ్య, సమన్వయం నిరంజన్ చేపట్టారు.

# ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక కేసానుపల్లిలోని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎన్.ఎస్ యూనిట్ ఆద్వర్యంలో వారం రోజుల స్పెషల్ క్యాంప్ లో భాగంగా కనపర్రు గ్రామంలో చివరి రోజున ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి నాగ మల్లేశ్వర రావు తెలియజేసారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ నరసరావుపేట ఐ స్పెసలిస్ట్ అయిన డాక్టర్ రామలింగారెడ్డి ముఖ్య అతిదిగా విచ్చేసి కంటి సమస్యలు ఎలా వస్తాయో, వివిధ రకాల కంటి సమస్యలు మరియు వాటిని ఎలా నివారించగ లమో ఉదాహరణలతో సహా వివరించారు. జీవనానికి కంటి చుపే ప్రధానమని వాటిని యోగ్యంగా కాపడుకున్నప్పుడే మన పనిని సక్రమంగా నిర్వర్తించగలమని తెలియజేశారు. కనపర్రు మరియు పరిసర గ్రామ ప్రజలు 289 మంది పాల్గొన్నారని, వారికి కంటి సామర్థ్య పరీక్ష మరియు విసన్ టెస్టులు నిర్వహించా మని, కంటి సమస్యలు ఉన్న వారికి తగు జాగ్రత్తలు తెలియజేసి, శుక్ల%శీ% ఆపరేషన్లు కు 11 మందిని, కళ్ళజోళ్ళను తీసుకునేందుకు 26 మందికి సిఫారసు చేసామని తెలియజేశారు. కనపర్రు గ్రామ సర్పంచ్ కోటేశ్వర రావు మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా జీవించడంలో కంటి చూపు ప్రధాన పాత్ర పోషిస్తుందని, కంటిని జాగ్రత్తగా కాపాడుకున్నప్పుడే మనం చేసే పని పై నియంత్రణ ఉండి, ఆ పనిలో విజయం సాధించగలమని పేర్కొన్నారు. వారం రోజుల స్పెషల్ క్యాంప్ నందు మా ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎన్.ఎస్ వాలంటీర్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని, ఈ క్యాంప్ విజయవంతం కావడంలో కనపర్రు గ్రామ ప్రజలు చక్కగా సహకరించారని ఎన్.ఎన్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్. గంగాధర రావు తెలియజేసారు. వారం రోజుల స్పెషల్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో కనపర్రు గ్రామ సర్పంచ్ కోటేశ్వర రావు, కనపర్రు జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ. మోహన రెడ్డి, ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎన్. ఎస్ వాలంటీర్లు, మరియు కనపర్రు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జొన్నలగడ్డలో ఎన్ఎస్ఎస్ శిబిరం




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** జొన్నలగడ్డ గ్రామంలో ఆచర్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల బాపట్ల వారు. "జాతీయ సేవా పథకం ప్రత్యేక శిభిరం" కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాఎం ఎమ్ రమాదేవి ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ మాట్లాడుతూ.. ఈ జాతీయ సేవాపథకము ప్రత్యేక శిభిరం కార్యక్రమం జొన్నలోగడ్డ గ్రామంలో ఈనెల 6 నుండి 12 వరకు 7 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 52 మంది ఎన్.ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశము విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యతా భావం సేవా మనోభావం పెరుగుతుంది, మరియు గ్రామాల్లో సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వలన నేతృత్వ లక్షణాలు, సహనం, సమయ పాలన వంటి గుణాలు అభివృద్ధి చెందుతాయి. ఈ కార్యక్రమంలో శుభ్రత కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం, ఆరోగ్య శిభిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. డా. జి. బిందుమాధవి ప్రొఫిసర్ విద్యార్థులను, గ్రామస్తులు ఈ కార్యక్రమానికి ఆహ్వానం పలికారు. విద్యార్థులు గ్రామంలో ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డాఎం ఎ. మనోజ్ టిఓటి ఏరువాక కేంద్రం లాం గుంటూరు మాట్లాడుతూ రైతులు వారి పొలంలో జీవాశిలింద్ర నాశనీలను వాడుకోవాలని మరియు ప్రస్తుతం రబి సీజన్ లో మినుము పంట నాటేటప్పుడు విత్తన శుద్ధి చేసి నాటుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా డాఎం బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్ర పటానికి పుష్ప నివాళి అర్పించారు. అనంతరము గ్రామస్తులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, అధికారులు మొక్కలు నాటె కార్యక్రమం చేపట్టారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ర్యాలి నిర్వహించడం జరిగింది . కార్యక్రమంలో డాఎం ఎమ్. ఉషా అసిస్టెంట్ ప్రొఫిసర్ ఎక్సటెన్షన్, వారు మాట్లాడుతూ కార్యక్రమానికి హాజరైన అధికారులు, విద్యార్థులు, మరియు గ్రామంలోని రైతులు, మహిళలకు ధన్యవాధాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నామా శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ వి. నవీన్ రెడ్డి, వ్యవసాయ కాళాశాల బాపట్ల విద్యార్థులు మరియు గ్రామంలోని రైతులు, మహిళలు పాల్గొన్నారు.



# ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** విజ్ఞాన్ నిరుల మహిళా కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చినపలకలూరు గ్రామంలో వారం రోజుల పాటు కొనసాగిన ప్రత్యేక సేవా శిబిరం ఆదివారంతో ముగిసింది. చివరి రోజున మెడెక్స్ హాస్పిటల్ సౌజన్యం తో మెడికల్ క్యాంపు గ్రామం లో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక తెలిపారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ కె. శ్రీనివాస రావు, ఇంచార్జి హరికృష్ణ, చిన పలకలూరు గ్రామ టీ డి పి మరియు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన పలకలూరు గ్రామ అభివృద్ధిలో ఎన్ ఎస్ ఎస విద్యార్థులు ముందుండటం అభినందనీయమని వారు పేర్కొన్నారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్ అధికారిణి డాక్టర్ హెచ్. భవాని ఈ కార్యక్రమానికి సమన్వయ కర్త గా వ్యవహరిస్తున్నారు. కాగా నిరుల కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థినుల సేవభావాన్ని గ్రామస్తులు కొనియాడారు.

# పి.జి.ఆర్.ఎస్ అర్జీ స్థితిని 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు

## - "మీకోసం" వెబ్ సైట్ లో పి.జి.ఆర్.ఎస్ అర్జీలు


**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో సమర్పించిన అర్జీల స్థితిని 1100 టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో నేరుగా అందించవచ్చని, అదేవిధంగా అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పి.జి.ఆర్.ఎస్ ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాలలోను ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల వివరాలను 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీల వివరాలు Meekosam.ap.gov.in వెబ్సైట్లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# రేషన్ దందాకు సహకరిస్తున్న పోలీసు సిబ్బందిని సస్పెండ్



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** పోలీస్ వ్యవస్థ యొక్క నిబద్ధతకు, గౌరవానికి, ప్రతిష్ఠకు భంగం కలిగించే పోలీసులను ఎవరైనా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, సంబంధితులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు. అక్రమ రేషన్ దందాకు సహకరిస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లను ఎస్పీ సస్పెండ్ చేశారు. పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు నాగార్జున, మహేష్ అను వారు, సదరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ రేషన్ రవాణా కార్యకలాపాలు సహకరిస్తున్నారు. వారిపై పోలీస్ వారి నిఘా సమాచారాన్ని ఎప్పటికప్పుడు వారికి చేరవేస్తూ పోలీస్ శాఖ ఉద్యోగస్తులుగా వారు కలిగి ఉండవలసిన నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణను విస్మరించినారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళిలోని నియమం 3ను ఉల్లంఘించినందున, వారిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనలో ఇంకా ఎవరైనా బాధ్యులు ఉంటే, లోతైన దర్యాప్తు జరిపి వారిపై కూడా తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, జిల్లాలో పనిచేస్తున్న పోలీసులు ఎవరైనా ఇటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే వారిపై కూడా శాఖా పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నట్లు ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో వృషభ రాశుల ఎద్దుల బండ లాగు పోటీలు



**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల గ్రామదేవత శ్రీ పాతపాటమ్మ అమ్మవారి 427వ తిరుణాల సందర్భంగా గురజాల రైతు సంఘం వారి ఆధ్వర్యంలో గురజాల గౌరవ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆశీస్సులతో నిర్వహిస్తున్న 32వ ఒంగోలు జాతి వృషభరాజముల బండలాగుడు బలప్రదర్శనకు సంబంధించి ఈరోజు మూడవ రోజు న్యూ కేటగిరి విభాగానికి సంబంధించి ముఖ్యఅతిథిగా పాల్గొని కేటగిరి విభాగా ప్రదర్శనను ప్రారంభించి మొదటి జతకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన గురజాల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్.

# షేక్ నూర్జహాన్ ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక గుంటూరు రోడ్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నరసరావుపేట మండలం చిన్న తురక పాలెం గ్రామానికి చెందిన షేక్ నబీ ఖాజావలి కుమార్తె షేక్ నూర్జహాన్ కు ఆంధ్ర పీజీ మెడికల్ కౌన్సిలింగ్ లో రాజమండ్రి జిఎస్ఎల్ఆర్ మెడికల్ కాలేజీలో బిసి ఈ క్యాటగిరిలో ఎండి పీడియాట్రిక్స్ సీటు వచ్చిన సందర్భంగా పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని షేక్ నబి ఖాజావలి మరియు వారి కుమార్తె నూర్జహాన్ కలిసి వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కల్పించిన 4% రిజర్వేషన్ వలన సీట్ వచ్చినదని తెలియజేసి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నబి ఖాజావలి కుమార్తె షేక్ నూర్జహాన్ ను డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అభినందించి ఇంకా మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డాక్టర్ చదువు పూర్తి అయిన తర్వాత పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించి అందరి మన్ననలు పొందాలని తెలియజేశారు.



# పురుగు మందులు అక్రమ రవాణా పై పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యవసాయ శాఖ అధికారులు

**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న కార్గో పార్శిల్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి... అక్రమంగా రవాణా జరుగుతున్న సుమారు 3 లక్షల రూపాయల విలువైన పురుగు మందులను శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన పై పురుగు మందులు అక్రమ రవాణా జరుగుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించి, అక్రమంగా పురుగుమందులు రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలిసులకు ఏడీఏ రవికుమార్, ఏఓ వరలక్ష్మి, వ్యవసాయ శాఖ సిబ్బంది ఫిర్యాదు చేశారు.



# వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

- క్రమ శిక్షణతో ఎవరైతే ఉంటారో వారు నిజ జీవితంలో ఉన్నత స్థాయిలో నిలుస్తారు - కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ రాయల శ్రీనివాస రావు
- జాతీయ స్థాయిలో నాక్ అక్రెడిటేషన్, అటానమస్ సాధించడం అభినందనీయం - డిఆర్ఓ.మురళి







**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక నరసరావుపేట, రావిపాడు రోడ్డు లోని వాగ్దేవి డిగ్రీ కళాశాల(అటానమస్) ప్రాంగణంలో వాగ్దేవి డిగ్రీ కళాశాల యొక్క ఫ్రెషర్స్ డే వేడుకలు కళాత్మకంగా, ఉత్సాహభరితంగా జరిగాయని, ఈ కార్యక్రమంలో జూనియర్లు, సీనియర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను సందడిగా మార్చారని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నరసరావుపేట డిఆర్ఓ, ఈ. మురళీ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు. డిఆర్ఓ మాట్లాడుతూ విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, విద్యార్థి దశ నుండే మంచి నడవడిక, స్నేహాలు, అలవాట్లు ఏర్పరుచు కోవాలని, వాగ్దేవి డిగ్రీ కళాశాలలోని విద్యార్థులు ఎంతో క్రమశిక్షణ కలిగి ఉన్నారని, ఇక్కడ యాజ మాన్యం విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించడం, అలానే వివిధ మల్టీనేషనల్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు సాధించడం చాలా గొప్ప విషయమని, అలాగె కేవలం పది సంవత్స రాలలోనే జాతీయ స్థాయిలో నాక్ అక్రెడిటేషన్ మరియు అటానమస్ సాధించడం గర్వించదగ్గ విషయమని కళాశాల యాజమా న్యాన్ని అభినందిం చారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ రాయల శ్రీనివాస రావు మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే అనేది విద్యార్థుల మధ్య సామరస్యం పెంపొందించే వేదిక. విద్యాభ్యాసం మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసం కోసం కూడా కళాశాల అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని, విద్యార్థి దశలో ఏ విద్యార్థి అయితే సమయం వృధా కాకుండా క్రమ శిక్షణతో ఎవరైతే ఉంటారో వారు నిజ జీవితంలో ఉన్నత స్థాయిలో నిలుస్తారని, తల్లి దండ్రులు మీ మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన సాంస్కృ తిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు, వినోద కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్ర మంలో కళాశాల ఛైర్మన్ కాట్ల రామ కోటేశ్వరరావు, కళాశాల డైరెక్టర్స్ ఓగూరి నాగేశ్వర రావు, సూదా సురేష్ బాబు, మద్దుల కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మెల్ సేవాసదన్ ను ఆదరించండి - పౌర సంస్థల విజ్ఞప్తి



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గత మూడు దశాబ్దాలుగా పొన్నూరు నగరంలో 200 మంది మానసిక వికలాంగులైన మహిళలకు, గత 15 ఏళ్లుగా గుంటూరు నగరంలోని గోరంట్ల సమీపాన 80 మంది మానసిక వికలాంగులైన పురుషులకు ఉచితంగా భోజన ,వసతి ఏర్పాటుతో పాటు అద్వితీయమైన సేవలందిస్తున్న కార్మెల్ సేవాసదన్ ను నగరంలో గల సేవా తత్పరులు, ధార్మిక సంస్థలు, పౌర సంస్థలు ఆదరించాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి లు పిలుపునిచ్చారు. ఈనెల 7వ తేదీ ఆదివారం ఉదయం కార్మెల్ సేవాసదన్ లో 80 మంది మానసిక వికలాంగులకు ఉచిత దంత వైద్య పరీక్షలను నేస్తం ఆధ్వర్యంలో డాఎంచల్లా చైతన్య నేతృత్వంలో నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ కార్మెల్ సేవాసదన్ కు పలు సేవా సంస్థలు తోడ్పాటును అందిస్తున్నాయని, దాతల సౌజన్యంతో 15 లక్షల రూపాయలతో ప్రహరీ గోడను, రెండు లక్షల రూపాయలతో బోరు వేయించి నీటి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. కార్మెల్ సేవా సదన్ లో నెలకొని ఉన్న పారిశుధ్య సమస్యలను అధిగమించడానికి మరియు పండ్ల మొక్కలను పెంచి పచ్చదనాన్ని పెంపొందించడానికి దాతల సహకారం అవసరమన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ ప్రసంగిస్తూ గుంటూరు నగరంలోని దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి కుటుంబ సభ్యుల పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, జయంతి, వర్ధంతులను కార్మెల్ సేవాసదన్ ప్రాంగణంలో జరుపుకొని మానసిక వికలాంగులను ఆదుకోవాలని కోరారు. నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి ప్రసంగిస్తూ నేస్తం ఫౌండేషన్ గత రెండున్నరేళ్లగా గుంటూరు నగరంలో పలు సేవా కార్యక్రమాలను చేపడుతుందని, కార్మెల్ సేవాసదన్ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేస్తం ప్రతినిధులు డాఎం టి. చంద్రశేఖర్ రెడ్డి, కె. సత్యనారాయణ, దంటు సాంబి రెడ్డి, మేకల రామారావు, గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని సేవలను అందించారు.

# ఈనెల 10 నుంచి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

- ❖ పాల్గొననున్న వివిధ జిల్లాల క్రీడా జట్లు
- ❖ ఆతిధ్యం ఇవ్వనున్న పెదకూరపాడు జి ఆర్ సి ఆర్ కె శ్రీచైతన్య పాఠశాల





**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా మాణిక్యాలను రాష్ట్రస్థాయి కబడ్డీ,వాలీబాల్,బ్యాడ్మింటన్ వంటి క్రీడల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి ప్రోత్సహించి వారికి ఆర్థికంగా ఊతమిచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న పెదకూరపాడు జి ఆర్ సి ఆర్ కె శ్రీచైతన్య పాఠశాల మరోమారు రాష్ట్ర స్థాయి పోటీలకు సంసిద్ధమయ్యింది. రాష్ట్ర శాప్ ఛైర్పర్సన్ రవినాయుడు పర్యవేక్షణలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సహకారంతో ఈనెల 10వ తేదీ నుండి 12వరకు నియోజకవర్గ కేంద్రం పెదకూరపాడు జి ఆర్ సి ఆర్ కే శ్రీచైతన్య పాఠశాలలో రాష్ట్ర స్థాయి అండర్-20 క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గుత్తా కవిత, రాము ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర స్థాయి వాలీబాల్ పురుషుల విభాగంలో మందడి శివరామ కాళిబాబు మెమోరియల్ వారి సహకారంతో డై నైట్ పోటీలు నిర్వహిస్తున్నామని అండర్-20 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో రాయపూడి పాపయ్య-వెంకటసుబ్బమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు పురుష, మహిళల విభాగంలో నిర్వహిస్తున్నామన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ పురుష విభాగంలో తూములూరి ఆదినారాయణ మెమోరియల్ ఆధ్వర్యంలో పోటీలు ఉంటాయన్నారు. క్రీడల్లో పాల్గొని సత్తా చాటిన జట్లకు నగదు బహుమతులతోపాటూ షీల్డ్ అందిస్తున్నామన్నారు. క్రీడల్లో ప్రత్యేక ప్రదర్శన చేసిన వారికి వ్యక్తిగత బహుమతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు,ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, తెదేపా జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ యలమంచలి శ్రీకాంత్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని క్రీడాపోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకుంటారన్నారు. వివిధ జిల్లాల నుండి వచ్చే క్రీడాకారులకు జి ఆర్ సి ఆర్ కే శ్రీ చైతన్య పాఠశాల తరపున ప్రత్యేక వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. జట్ల నమోదుకు, క్రీడలపై ఆశక్తి ఉన్నవారు 81799 28966,98663 83078,96668 43901 సంప్రదించాలన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# 10వ తేదీన పత్తి రైతాంగ సమస్యలు పరిష్కారం చేయాలి సిపిఐ సీనియర్ నాయకులు

## 26 వ పార్టీ శత వార్షికోత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలి. సిపిఐ సీనియర్ నాయకులు




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గం కౌన్సిల్ సమావేశం సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ మరియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె. హుస్సేన్, కాసారాం బాబు హాజరయ్యారు. ఈ సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల పైన చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఈనెల 10వ తేదీన పత్తి రైతాంగ సమస్యలు పరిష్కారం చేయాలని బ్రాహ్మణపల్లి వద్ద మెడికల్ కాలేజీ ప్రభుత్వ ఆధీనంలో నూ నిర్మించాలని వైద్యం కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జరిగే ధర్నాలు విద్యార్థి యువజన పార్టీ శ్రేణులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా పార్టీ శత వార్షికోత్సవాలు సందర్భంగా డిసెంబర్ 26వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు ఎస్కె హుస్సేను కాసా రాంబాబు మరియు పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న సైదా సిపిఐ నాయకులు వైదన వెంకట్ బ్రహ్మయ్య డేవిడ్ నాగేశ్వరావు కోయి శీను చిట్యాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలవడమే ఖిద్మత్ టీమ్ ధ్యేయం-ఖిద్మత్ టీమ్ లీడర్ షేక్ షఫీ-ఖిద్మత్ టీమ్ లో చేరిన పలువురు యువకులు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** కుల, మత, రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు అండగా నిలవడమే ఖిద్మత్ ధ్యేయమని షేక్ షఫీ అన్నారు. ఆదివారం పలువురు యువకులు ఖిద్మత్ టీమ్ లో చేరారు. ఖిద్మత్ టీమ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఖిద్మత్ టీమ్ లీడర్ షేక్ షఫీ మాట్లాడుతూ... నేటి సమాజంలో చాలామంది యువకులు సినిమాలు షికార్లతో కాలం గడుపుతూ ఉంటారని, తమకు ఉన్న దాంట్లో కొద్ది మొత్తాన్ని ఇతరుల మేలు కోసం కేటాయించాలనే ఉద్దేశ్యంతో పలువురు యువత ఖిద్మత్ టీమ్ లో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో ఎంతోమంది మృతులకు వారి వారి ఆచారాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఎందరో నిరుపేదలకు కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఆర్థిక సహాయం అందజేయడం నేటికీ కొనసాగుతూనే ఉందన్నారు. సంపాదనే ప్రధానం కారాదని, సేవా కార్యక్రమాలకు సైతం కొంత మొత్తం వెచ్చించి మనసుకు ప్రశాంతత చేకూర్చుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి మనిషికి జీవితంలో సంతృప్తి అవసరమని, ఇందుకు సేవా కార్యక్రమాలే సరైనవన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతోనే జీవితానికి సార్థకత చేకూరుతుందన్నారు. ఖిద్మత్ టీమ్ లో మరింత మంది యువత భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

# ఘనంగా భవానీల కలశ జ్యోతుల యాత్ర



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా భవాని ఛారిటబుల్ ట్రస్ట్, మంగళగిరి వారి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి భవాని భక్తుల కలశ జ్యోతుల యాత్ర ఘనంగా జరిగింది. రాజీవ్ గృహకల్ప రోడ్డు లోని శ్రీ కాళీమాత ఆలయం వద్ద నుంచి కలశ జ్యోతుల ఊరేగింపు ప్రారంభమైంది. నగర పరిసర ప్రాంతాల్లోని భవాని భక్తులు ఆలయం వద్దకు చేరుకొని కలశ జ్యోతుల యాత్రలో పాల్గొన్నారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు జంజనం వెంకట సాంబశివరావు(జేఎస్ఆర్) జ్యోతుల యాత్రను ప్రారంభించారు. బూసిరాజు సాంబయ్య గురు భవాని అమ్మవారి కలశంతో యాత్రలో అగ్రభాగాన నిలిచారు. భవాని భక్తులు జ్యోతులను చేతబూని జై భవాని.. జై జై భవాని.. అంటూ నామస్మరణ చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. దీంతో యాత్ర భవాని నామస్మరణతో మారుమోగింది. మేళ తాళాలు, కనక తప్పెట్లు, విచిత్ర వేషధారణలతో యాత్ర సాగింది. శ్రీ కాళీమాత ఆలయం వద్ద నుంచి ప్రారంభమైన కలశ జ్యోతుల యాత్ర మహాలక్ష్మమ్మ చెట్టు, డిగ్రీ కాలేజీ, మిద్దె సెంటర్, పూల మార్కెట్ సెంటర్, మెయిన్ బజార్, దేవస్థానం సెంటర్, గౌతమ బుద్ధా రోడ్డు మీదుగా పెద కోనేరు వద్ద ఉన్న శ్రీ దుర్గా భవాని ఆలయం వరకు చేరుకుంది. అనంతరం భవానీలు అమ్మవారికి జ్యోతులు సమర్పించారు. ఆయా సెంటర్లలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భవానీల కలశ జ్యోతుల యాత్రలోని అమ్మవారిని, జ్యోతులను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం నవీన్ గురు భవాని, పీ వెంకటేష్ గురు భవాని, అద్దేపల్లి శ్రీనాథ్ గురు భవాని, బాల గురవయ్య గురు భవాని, శివకాళి గురు భవాని తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైన లోకం భాస్కరరావు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని మం చికలపూడి గ్రామ మునకు చెందిన లోకం భాస్కరావు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైనారు కడప పట్టణంలో జరిగిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ 9వ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకోవటం జరిగిందని లోకం భాస్కరరావు తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైన భాస్కరరావుకు పలువురు అభినందనలు తెలిపారు.

## రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా సమన్వయంతో కృషి

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా సమన్వయంతో పనిచేస్తూ మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు మార్కెట్ కమిటీ చైర్మన్ లు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. మార్కెట్ కమిటీలను ప్రజాసేవ దృక్పథంతో నడుపుతూ రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయడం జరుగుతుందని చైర్మన్లు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ వ్యవస్థను మరింతగా బలోపేతం చేసేందుకు ప్రణాళికను రూపొందించేందుకు అసోసియేషన్ నాయకులు ఒక అంగీకారానికి వచ్చినట్లుగా తెలుస్తుంది. ఈ దిశగా అడుగులు వేసేందుకు మంగళగిరి లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌ల అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం ఉమ్మడి కుటుంబం ఆధ్వర్యంలో ఈ ప్రణాళికను రూపొందించినట్లు తెలుస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా నియమితులైన ఏఎంసీ చైర్మన్లు పాల్గొని వ్యవసాయ సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు .వ్యవసాయాన్ని పూర్తిస్థాయిలో లాభసాటి గా మార్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా తెలిపారు. రైతులకు లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పంచ సూత్రం పథకం రైతులకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధి కోసం రూపొందించిన ప్రణాళికలు అమలు చేస్తే రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని, రానున్న రోజుల్లో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులను సాధించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు గా మార్కెట్ కమిటీ చైర్మన్ తెలిపారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగపరుచుకోండి



### పొన్నూరు నియోజకవర్గ శాసన సభ్యులు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** గ్రామ పర్యటనలో భాగంగా పెదకాకాని మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గల RSK కేంద్రాన్ని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు సంగం డెయిరీ చైర్మన్ శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆదివారం సందర్శించడం జరిగింది. రైతుల వద్ద నుండి ధాన్యం శాంపిల్స్ ఏ విధంగా తీసుకుంటున్నారు, బిల్లుల చెల్లింపు మరియు నాణ్యత ప్రమాణాలు గురించి రైతులకు ఏ విధంగా తెలియపరుస్తున్నారన్న విషయాలపై ఎమ్మెల్యే RSK సిబ్బందితో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది. మరియు ఎండబెట్టినటువంటి ధాన్యాన్ని పరిశీలిస్తూ రైతులతో మాట్లాడటం జరిగింది. రైతులు ఎవరు కూడా తక్కువ రేట్ కి తమ ధాన్యాన్ని అమ్ముకోవద్దని, తేమ శాతాన్ని పరిశీలించుకొని ప్రభుత్వానికి అమ్ముకున్నట్లయితే ఒక్కొక్క బస్తా కి 1700 రూపాయలకు పైగా రైతులకు నగదును నేరుగా రైతు ఖాతాలోకి కూటమి ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# పల్లెల్లో మొదలైన క్రిస్మస్ సందడి విద్యుత్ దీపాల వెలుగులో ఇరికేపల్లి బాప్టిస్ట్ చర్చి



విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించిన తెలుగు బాప్టిస్ట్ చర్చి

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు అత్యంత వైభవంగా జరుపుకునే డిసెంబరు 25 క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ ను పురస్కరించుకుని దాచేపల్లి మండలం లోని వివిధ గ్రామాలతో పాటు పట్టణం లో క్రిస్మస్ సందడి మొదలైంది. పండుగ కు నెల రోజుల ముందు నుంచే అంటే నవంబరు నెలాఖరు నుండే చర్చిలపై ఆకర్షణీయంగా విద్యుత్ దీపాలతో క్రిస్మస్ చిహ్నమైన స్టార్ లు ఏర్పాటు చేస్తారు.అదేవిధంగా అడ్వాంట్ క్రిస్మస్ ప్రార్థనలు పేరిట నవంబరు 25 నుండి చర్చిలలో తెల్లవారుజాము ప్రార్థనలు నిర్వహిస్తారు.డిసెంబరు నెల మొదటి వారం నుండే విద్యుత్ దీపాలతో చర్చిలను సుందరంగా అలంకరిస్తారు.ఈ సందర్భంగా దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని ఇరికేపల్లి తెలుగు బాప్టిస్ట్ చర్చి ని విద్యుత్ దీపాలతో అందంగా ఆకర్షణీయంగా అలంకరించారు.అధేవిదంగా చర్చి లో డిసెంబరు 1వ తేదీ నుండి చర్చి పాస్టర్ రెవరెండ్ ప్రేమయ్య నేతృత్వంలో తెల్లవారుజాము ప్రార్ధనలు నిర్వహిస్తున్నారు.మండలం లోనే ఇరికేపల్లి తెలుగు బాప్టిస్ట్ చర్చి లో అక్కడి సంఘస్థులు క్రిస్మస్ పండుగ ను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.పండుగ సందర్భంగా చిన్నారులచే క్రీస్తు కు సంబంధించిన నాటికలను ప్రదర్శించటం తో క్రిస్మస్ సంబంధమైన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# భక్తులకు అన్నదానం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం చిన్న రథం వద్ద శివ భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం మన్నెం మాట్లాడారు. సుమారు 30 సంవత్సరాల నుంచి శివ భక్త బృందం ప్రతినెలలో వచ్చే అమావాస్యకు దగ్గరగా ఉండే ఆదివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం కొనసాగించుకుంటూ రావడం అభినందనీయమన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ బోగి కోటేశ్వరరావు, భక్త బృందం ప్రతినిధులుగంగా గుండా రామకృష్ణ, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేస్తుంది

- డ్రగ్స్ వద్దు బ్రో
- ఈగల్ ఐజీ ఆకే రవి కృష్ణ







**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** మంచు తెరలను చీల్చుకుంటూ మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడమే "సంకల్పంగా " సాగిన "డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో" అవగాహన కార్యక్రమం ఆదివారం నగర శివారు ప్రాంతంలో మొదలైంది. గుంటూరు జిల్లా పోలీస్ మరియు ఈగల్ విభాగం వారు సంయుక్తంగా నిర్వహించిన ఈ "డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో" కార్యక్రమంలో ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. జీవితం చాలా అమూల్యమైనదని, మాదకద్రవ్యాలు (డ్రగ్స్) వంటి తప్పు జీవితాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ హెచ్చరించారు. అడవి తక్కెలపాడు లోని టిడ్కో గృహ సముదాయం సమీపంలో "ఫిట్ ఇండియా" కార్యక్రమ స్ఫూర్తితో మాదక ద్రవ్య సమాజ నిర్మాణమే "సంకల్పం (గుంటూరు జిల్లా పోలీస్)" గా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి "డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో (ఈగల్)" అనే సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, అరికట్టడానికి అమల్లో ఉన్న కఠిన చట్టాలను తెలియజేస్తూ రూపొందించిన ప్లే కార్డులు, స్లోగన్లు, పాటలు ప్రదర్శిస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ సమీపంలోని టిడ్కో గృహాల వద్ద నుండి ప్రారంభమై స్వర్ణ భారతి నగర్, జెకెసీ కాలేజీ రోడ్డు, గుజ్జనగుండ్ల సర్కిల్, స్వామి థియేటర్ సెంటర్, కాలేజీ, పట్టాభిపురం ఫ్లై ఓవర్ మీదుగా జిల్లా పోలీస్ పరేడ్ మైదానం వరకు కొనసాగింది. టిడ్కో గృహ సముదాయాలు, స్వర్ణ భారతి నగర్, టిజెపిఎస్ కాలేజ్ సెంటర్లలో ప్రజలకు, యువత, విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సమావేశాలు నిర్వహించి, ప్రచార పోస్టర్లను ఆవిష్కరించి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ అవగాహన లేకుండా సరదా కోసం, స్నేహం కోసం మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థులు, యువత జైలు పాలవుతున్నారని వారి కుటుంబాలు ఆవేదనకు గురవుతున్నారని చెప్పారు. ముఖ్యంగా ప్రతి అమ్మ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించడంలో ఈగల్ కు బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. విద్యార్థులు, యువత తాత్కాలిక ఆనందం కోసం డ్రగ్స్ వినియోగానికి ఆకర్షణ కాకుండా తల్లులు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. నిరంతరం నిఘా పెట్టి పర్యవేక్షించాలని, వారి ప్రవర్తన పై కొద్దిపాటి అనుమానం ఉన్న ఈగల్ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం అందిస్తే ప్రాథమిక దశలోనే వారు డ్రగ్స్ అలవాటు పడకుండా రక్షించుకునే అవకాశం ఉంటుందని సూచించారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు ఎక్కువగా ఆకర్షితులు అవటానికి అవకాశం ఉన్న విద్యార్థులు, యువత లక్ష్యంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనార్థాలు పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. సరదాగా డ్రగ్స్ ను వినియోగిస్తే వారికి తెలియకుండానే అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు. యువత సైకిల్ తొక్కే వ్యాయామాన్ని నిరంతరం కొనసాగించాలన్నారు. జిల్లా పోలీస్ శాఖ మాదక ద్రవ్యాలపై అవగాహన కోసం నిర్వహిస్తున్న సంకల్పం కార్యక్రమంకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన పూర్తి సహకారం అందిస్తామన్నారు. జిల్లా ఎస్పీ వకూల్ జిందాలు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు వినియోగం, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆకతాయి తనంగా, కిక్ కోసం తీసుకునే ఈ గంజాయి, మాదక ద్రవ్యాలు మరణానికి తీసుకెళ్తాయని, స్నేహితులు, సహచరులు అడిగారని, ఒత్తిడి నుండి బయటకు రావాలని ఈ డ్రగ్స్ కి అలవాటు పడితే క్రమంగా అది మిమ్మల్ని బానిసలుగా మార్చి, మీ జీవితాలను చిత్తు చేస్తాయని కావున జాగ్రత్త వహించాలన్నారు. ఎవరైనా గంజాయి వినియోగం, విక్రయం మరియు సరఫరా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కి గాని, డయల్ 112 నంబర్ కి గాని, స్థానిక పోలీస్ వారి దృష్టికి గానీ తీసుకురావాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. గుంటూరు నగర వీధుల్లో ఒక ప్రవాహంలా సాగిన ఈ "డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో" సైకిల్ ర్యాలీ కార్యక్రమం ప్రజలందరికీ మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల గురించి ఒక మేల్కొల్పులా సాగింది. పెద్ద ఎత్తున విద్యార్థులు, ప్రజలు, సైక్లిస్టులు, పోలీసులు సుమారు 500 మంది ఈ ర్యాలీలో పాల్గొనగా ప్రజల నుండి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ఈగల్ ఎస్పి కేఎం మహేశ్వరరావు, అడిషనల్ ఎస్పి కె నగేష్ బాబు. జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ నజీమ బేగం, ఎస్బి సిఐ అలహరి శ్రీనివాసరావు, స్థానిక గురుకుల పాఠశాల, మాస్టర్ మైండ్స్ కళాశాల, విద్యార్థులు, స్థానిక ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది సుమారు 500 మంది పాల్గొన్నారు.




## వార్డులలో పనులను పరిశీలించిన కూటమి నాయకులు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** పట్టణంలోని లోని నాలుగో వార్డ్ లో ప్రతి ఆదివారం ఇంటింటికి కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఆదేశానుసారంతో వార్డులోని అభివృద్ధి కార్యక్రమాల స్థానిక నాయకులు పరిశీలించారు. వార్డుకి కావాల్సిన అభివృద్ధి పరిశీలన చేయడం జరిగినది వార్డు కమిటీ తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్ ధూపగుంట్ల జానకి రామారావు, సెక్రటరీ జానీ బూత్ కన్వీనర్ బాజీ, కార్యదర్శి సవ్వాని ఆంజనేయులు,వార్డు బిసి సెల్ ప్రెసిడెంట్ విప్పర్ల పాండు రంగారావు, వార్డు సెక్రటరీ విప్పర్ల నాగేశ్వరరావు, ఎ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముంతాజ్, కార్యదర్శి ఆలీ వార్డులోని ప్రజానీకం పాల్గొన్నారు.

## కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో శానిటైజేషన్



**మాచవరం, మేజర్ న్యూస్:** మాచవరం మండలం రేగులగడ్డ వెల్లంపల్లి వేమవరం గోవిందాపురం కృష్ణానది పరివాహక ప్రాంతాలతో పాటు దాచేపల్లి మండలం తంగెడ కృష్ణానది ఒడ్డున గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గురజాల ఆర్డీవో మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీడీవో విష్ణు చిరంజీవి శనివారం పారిశుధ్య కార్మికులచే శానిటైజేషన్ నిర్వహించారు. గత పది రోజులుగా కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో నీరు ఆకుపచ్చ రంగులోకి మారి దుర్గంధం వెదజలుతున్నాయి దీంతో ఆ ప్రాంత వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగానే వెంటనే అధికారులు పంపించి నీటి శాంపిల్స్ను సేకరించారు వారం రోజుల పాటు ఈ నీటిని ఎవరు వాడుకోవద్దన్నారు. ముందుగా ఆ ప్రాంతంలో దుర్గంధం వేద చల్ల కొండ కృష్ణా నదిలో బ్లీచింగ్ పౌడర్లు చల్లారు అలాగే శానిటేషన్ చేసి మందులు పిచికారి చేశారు. పూర్తిస్థాయిలో నివేదిక వచ్చేవరకు ఈ నీటిని ఎవరు ఉపయోగించవద్దని అధికారులు సూచించారు.

# పెమ్మసాని ఆళ్ళ హరి ఆధ్వర్యంలో వేడుకలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** మాతృ భూమికి తన వంతు సేవ చేయాలని ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన అతి తక్కువ సమయంలోనే కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రజల హృదయాలను గెలుచుకున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మోదీ , చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల ఆదర్శవంతమైన పాలనాస్ఫూర్తితో సమర్ధవ'ంతమైన నాయకుడిగా పెమ్మసాని చంద్రశేఖర్ వినుతికెక్కారని కొనియాడారు. రాష్ట్రంలోని పార్లమెంట్ సభ్యుల పనితీరుపై ప్రముఖ రాజకీయ విశ్లేషకులు , సర్వేయర్ ప్రవీణ్ ప్రఫుల్ల ఆధ్వర్యంలో రైజ్ సంస్థ జరిపిన సర్వేలో పెమ్మసాని చంద్రశేఖర్ ఉత్తమ ఎంపి గా మొదటి స్థానాన్ని పొందిన సందర్భంగా ఆదివారం శ్రీనివాసరావుతోటలోని గాజు గ్లాస్ దిమ్మె వద్ద కేక్ కట్ చేసి , బాణాసంచ్చా కాల్చుతూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ సర్వేకు ప్రమాణికంగా తీసుకున్న నియోజకవర్గం పర్యటనలు , మౌలిక సదుపాయాల కల్పన , ప్రజా ఫిర్యాదుల పరిష్కారం , అభివృద్ధి , డిజిటల్ , సోషల్ మీడియా స్పందన, పార్లమెంట్ లో చర్చలు ఇలా ప్రతీ అంశంలో పెమ్మసాని చంద్రశేఖర్ మెరుగైన పనితీరుని కనపరిచారని పేర్కొన్నారు. బంగారంలోని ప్రతీ అణువు విలువైనట్లుగా పెమ్మసాని జీవితంలోని ప్రతీ అడుగు స్ఫూర్తిదాయకమన్నారు. ఉత్తమ విద్యాభ్యాసం , ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లి అమెరికాలో ఒక రాజ్యాన్ని స్థాపించటం , జన్మించిన భూమి ఋణం తీర్చుకునేందుకు ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి భారీ మెజారిటీతో గెలవటం ఆ వెంటనే కేంద్రమంత్రి అవ్వటం ఇలా పెమ్మసాని జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఎంతటి ఉన్నతస్థాయిలో ఉన్నా ఇసుమంతైనా గర్వం లేకుండా సామాన్యులతో కలిసిపోతూ లక్షలాది మంది ప్రజల మనసుకు దగ్గరగా ఉన్న పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు పార్లమెంట్ కు రావటం ప్రజల అదృష్టమని ఆళ్ళ హరి అన్నారు. పత్తిపాడు నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ కొర్రపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన క్షణం నుంచి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి , ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెమ్మసాని నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. గతంలో ఏ పార్లమెంట్ సభ్యుడు చేయని విధంగా పరిపాలనలో ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. జనసేన నాయకుడు మారుతీ కిషోర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజలకు తీరని కలగా ఉన్న శంకర్ విలాస్ బ్రిడ్జ్ నిర్మాణం , రోజుకీ కొన్ని వేలమంది వివిధ వ్యాధులతో వచ్చే ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యం , సదుపాయాల కల్పనను ఛాలెంజ్ గా తీసుకొన్న పెమ్మసాని చంద్రశేఖర్ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారన్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ కు పడ్డ ప్రతీ ఓటు గర్వపడుతుందని కిషోర్ వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మహిళా నేతలు శ్రావణ కుమారి , రామిశెట్టి ధరణి , సరోజినీ , కూటమి నేతలు మెహబుబ్ బాషా , బండారు రవీంద్ర , ఉదయ్ , యర్రభాష, రాజశేఖర్, అప్పిశెట్టి రంగ , సుభాని , గౌస్ , బాలకృష్ణ , పవన్ , స్వామి , సుబ్బారావు , బద్రి , బాలు , స్టూడియో బాలాజీ , తోట గోపి , రామకృష్ణ, జక్కా రాఘువులు , సాయి కొర్రపాటి శివ తదితరులు పాల్గొన్నార

## నేడు డయల్ యువర్ కమిషనర్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## జుదరుల అరెస్ట్

**తెనాలి, మేజర్ న్యూస్:** పేకాడుతున్న ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. తెనాలి వైకుంఠపురం కాల్వ కట్ట సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో వన్ టౌన్ పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఎనిమిది మంది జుదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 25 వేలు స్వాధీనం చేసుకున్నారు.

# డాక్టర్స్ స్పోర్ట్స్ మీట్–2025 లో డాక్టర్ చదలవాడ

- డాక్టర్స్ స్పోర్ట్స్ మీట్-2025 లో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ
- క్రీడాకారులతో కలిసి టెన్నిస్, క్యారమ్స్ ఆడిన డాక్టర్ చదలవాడ
- విజేతలకు అవార్డు పత్రాలను అందజేత








**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నరసరావుపేట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఐఎంఏ భవనంలో **"డాక్టర్స్ స్పోర్ట్స్ మీట్ - 2025"** కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనస భ్యులు, వైద్య నిపుణుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా క్రీడా ఉత్సవాన్ని ప్రారంభించారు. పలువురు వైద్యులు, విద్యార్థులు, ఐఎంఏ సభ్యులు ఈ క్రీడల్లో పాల్గొని, క్రికెట్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, చదరంగం తదితర ఆటల్లో పోటీ పడ్డారు. విజేతలకు డాక్టర్ చదలవాడ అరవింద బాబు అవార్డులు, ధృవీకరణ పత్రాలు ప్రదానం చేశారు. శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. అలాంటి సమయంలో క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుతాయి. ఐఎంఏ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోమటి టిడిపి నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు.



# వ్యాక్సిన్లు పాడవకుండా చూడాలి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో కోల్డ్ చైన్ పరికరాలు, ఐఎల్ఆర్, డీప్ ఫ్రీజర్, వ్యాక్సిన్ క్యారియర్, ఐస్ ప్యాక్ పాడవ కుండా చూడాల్సిన బాధ్యత పూర్తిగా మెడికల్ ఆఫీసర్, ఫార్మాశిస్టులదేనని డీఎంహెచ్ఏ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి తెలిపారు. శనివారం డీఎంహెచ్ఏ కార్యాలయంలో వైద్యులు, వైద్య సిబ్బందితో ఆమె సమీక్ష నిర్వహించినట్లు వెల్లడించారు. ఫార్మాశిస్టులు లేని చోట స్టాఫ్ నర్సులను, ఎం పీహెచ్ఎస్ సిబ్బందికి కోల్డ్ చైన్ పరికరాలు పాడవకుండా నిర్వహణ బాధ్యతలను వైద్యాధికారి అప్పజెప్పాలన్నారు. తప్పనిసరిగా వ్యాక్సిన్లు ఏవిధంగా నిల్వ ఉన్నాయి, వాటి కాలపరిమితి ఎప్పటి వరకు ఉంది, తదితర విషయాలను ప్రతిరోజూ మెడికల్ ఆఫీసర్లు పర్యవేక్షించాలన్నారు. డీపీఎంఓ డాక్టర్ కె.సు జాత మాట్లాడుతూ ప్రతి ఫార్మశీ అధికారి పీహెచ్సీ లేదా అర్బన్ పీహెచ్సీల్లో తప్పనిస రిగా అందుబాటులో ఉండాలన్నారు.




# మహామనిషి బొల్లిముంత

మొదటి పేజీ తరువాయి

తెనాలి, మేజర్ న్యూస్ : తన రచనల ద్వారా సామాజిక మార్పులకు కృషిచేసిన గురజాడ, అందే శ్రీ సమకాలికునిగా బొల్లిముంత సదా చిరస్మరణీయులని సినీ నటులు కన్నెగంటి బ్రహ్మానందం పేర్కొన్నారు. బొల్లిముంత శివరామకృష్ణ జీవిత సాఫల్య పురస్కారం సినీ నటులు బ్రహ్మానందంకు అందించారు. గుంటూరు జిల్లా తెనాలిలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో బొల్లిముంత శివరామకృష్ణ సాహితీ సాంస్కృతిక మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఫౌండేషన్ కార్యదర్శి అధ్యక్షత వహించారు. సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్, నటులు గుమ్మడి గోపాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ తోటి కళాకారులకు సాయం అందించడంలో బ్రహ్మానంద ముందుంటారని అన్నారు. కళలను, కళాకారులను ప్రోత్సహిస్తూ తన స్థాయిని మరచి విజయవాడలో చింతామణి నాటకంలో సుబ్బిశెట్టి పాత్ర పోషించి తద్వారా వచ్చిన సొమ్మును వేదికపై పంచిన ఘనత బ్రహ్మానందంకు దక్కుతుందన్నారు. ఫౌండేషన్ కార్యదర్శి చందు సాంబశివరావు మాట్లాడుతూ బ్రహ్మానందం తెలుగు సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుని 1000 కి పైగా సినిమాలలో నటించి ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. తహశీల్దారు కె వి గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హాస్య నటులు బ్రహ్మానందంను తలచుకొని రోజు ఉండదన్నారు. తన నటనా చాతుర్యం ద్వారా ప్రేక్షకుల విశేష మన్ననలు అందుకున్నారన్నారు. అటువంటి మహనీయుల ద్వారా సత్కారం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. అవార్డు గ్రహీత, సినీ నటులు బ్రహ్మానందం మాట్లాడుతూ తెనాలితో సుదీర్ఘకాలం అనుబంధం ఉందన్నారు. గత 49 ఏళ్ల క్రితం తెనాలిలోని వైకుంఠపురం దేవస్థానంలో తన వివాహం జరిగిందని తెలిపారు. తన సహోదరి సున్నం అనసూయమ్మ తెనాలిలోని జేఎంజే కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తోందన్నారు. తరచు అనే వద్దకు వచ్చేవాడినని తెలిపారు. తెనాలిలో శ్రీరామనవమి సందర్భంగా వేసే చలువ పందిళ్ళు, పానకం, వడపప్పుతో వైభవంగా వేడుకలు జరిగేవని గుర్తుచేసుకున్నారు. మార్క్సిస్టు గాంధీగా పేరుగాంచిన సినీ మాటల రచయిత బొల్లిముంత శివరామకృష్ణ అవార్డును అందుకోవడం గర్వంగా ఉందన్నారు. ౧ఈ సందర్భంగా మహాకవి బమ్మెర పోతన, ధూర్జటి కవులు రాసిన పద్యాలను ఆలపించారు. అనంతరం సినీ నటులు బ్రహ్మానందంకు బొల్లిముంత శివరామకృష్ణ జీవితకాల సాఫల్య పురస్కారంతో పాటు రూ. 1 లక్ష నగదు పారితోషికాన్ని నాటరంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, బొల్లిముంత ఫౌండేషన్ కమిటీ సభ్యులు చందు సుబ్బారావు, చందు సాంబశివరావు, బొల్లిముంత కృష్ణ, డాక్టర్ కృష్ణ సందీప్ తదితరాలు అందించారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం కు బొల్లిముంత పురస్కారం ఫౌండేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. తొలుత బ్రహ్మానందం తన వివాహం జరిగిన వైకుంఠపురం లో బ్రహ్మానందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్ణ కుంభం తో ఆలయ అర్చకులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆదివారం 500 కూచిపూడి నృత్య జలాకారులచే నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. సభా అనంతరం ప్రముఖులు శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, కాటూరి రవిచంద్ర, తహశీల్దారు గోపాలకృష్ణ, ప్రముఖ వైద్యులు ఆలపాటి కృష్ణ సందీప్, సామాజికవేత్త చెరుకూరి రమేష్, నృత్య గురువులు నిర్మల రమేష్, వేంకట లక్ష్మి, రంగనాయకి, బాల త్రిపుర సుందరి, యామిని, తదితరులను బ్రహ్మానందం చేతులమీదుగా సత్కరించారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సభ లో మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రపంచ మేధావి బి.ఆర్.అంబేద్కర్ భారత దేశలో పుట్టడం గర్వ కారణమని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు బ్రాడీపేటలోని యుటిఎఫ్. హాల్ లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ – జాషువా – పూలే – పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బి విల్సన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సభ జరిగింది ఈ సభకు మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం రచించడమే గాక దేశంలోని సమస్త జీవన రంగాలలో నిరంతర కృషి చేశారని గుర్తు చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రత్యేకించి స్త్రీల హక్కుల కోసం పోరాడిన స్త్రీవాదని గుర్తు చేశారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ వద్యా రంగంలో అరుదైన గుర్తింపు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సొంతం చేసుకున్నారని తెలిపారు. ముంబయితో పాటు కొలంబియా, లండన్ లోని విశ్వ విద్యాలయాల నుండి ఎన్నో డిగ్రీలు, డాక్టరేట్ పొందారన్నారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సంఘ సంస్కర్తగా, రాజకీయవేత్తగా భారత దేశానికి విశేష సేవలు అందజేశారన్నారు. స్వతంత్ర భారత దేశానికి తొలి న్యాయ శాఖ మంత్రిగా పని చేయడమే గాక హిందూ కోడ్ బిల్లు కోసం న్యాయా శాఖ మంత్రి పదవిని తృణప్రాయంగా భావించి రాజీనామా చేశారన్నారు భారత దేశ, ప్రపంచ చరిత్రల్లో చిరస్మరణీయ మేధావిగా నిలిచిపోయారన్నారు. రాజ్యాంగం రాసి దేశ ప్రజలకు దిక్కుగా నిలిచారని కొనియాయారు. దేశంలోని ప్రతి రాజకీయ పార్టీ పై అంబేద్కర్ ప్రభావం ఉందనడంలో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. ఈ సభలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి, విసికె పార్టీ మహిళా విభాగం ఎపి రాష్ట్ర అధ్యక్షురాలు కె.జయసుధలు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో నిందితులు అరెస్ట్ వారి వద్ద నుండి 2 కిలోల గంజాయి స్వాధీనం



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అమ్ముతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు వెస్ట్ సబ్ డివిజన్ డి.ఎస్.పి కే. అరవింద్ తెలిపారు. ఆదివారం గుంటూరు సంపత్ నగర్ కు చెందిన గొర్ల కోటేష్, వసంత రాయపురం కు చెందిన కాకర్ల శ్రీకాంత్, నల్లచెరువుకు చెందిన బి.శెట్టి కిరణ్, ఇనోబానగర్, పాత గుంటూరుకు చెందిన షేక్ నాగుల్ షరీఫ్, ఏటి అగ్రహారం చెందిన అర్థల అశోక్, నల్లచెరువు ప్రాంతానికి చెందిన అబ్దుల్ ఖయ్యూంలు వీఐపీ రోడ్ లోని లాల్పురం వెళ్ళు దొం వీఐపీ రోడ్ లోని లాల్పురం వెళ్ళు దొంక సమీపంలో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి ప్రక్కన ఖాళీ స్థలంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని అందించిన సమాచారం మేరకు సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రసన్నకుమార్ తన సిబ్బందితో దాడి చేసి చాకచక్యంగా 6 గురు నిందితులను పట్టుకొని వారి వద్దనున్న గంజాయిని పట్టుకొని చీజ్ చేసి హాజరు పరిచినట్లు తెలిపారు. నిందితులపై గతంలో వివిధ పోలీస్ స్టేషన్లో అనేక కేసులు ఉన్నాయని తెలిపారు నిందితుల్లో ఒకరైన శ్రీకాంత్ ఇంజనీరింగ్ విద్యార్థి అయినప్పటికీ గంజాయి బానిసగా మారినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ ప్రసాద్ బాబు, మరియదాసు, కానిస్టేబుల్ శ్రీనివాస్, ఉదయ్ నాగేశ్వరరావులు పాల్గొన్నారు. వీరిని ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించినట్లు తెలిపారు. గుంటూరు వెస్ట్ సబ్ డివిజన్ పరిధిలో గంజాయి వికరించిన, రవాణా చేసిన, సేవించిన లేదా కలిగిన ఉన్న కఠిన చర్యలు తీసుకుంటామని వెస్ట్ డి.ఎస్.పి కే అరవింద్ తెలిపారు.

## కొనసాగుతున్న భరతమాత అన్నప్రసాద వితరణ

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలో భరతమాత అన్న ప్రసాద వితరణ పథకం అప్రతిహతంగా సాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు ప్రముఖ న్యాయవాది దివ్వల శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకొని అన్నార్తులకు దాతల సహకారంతో ఆహారం అందిస్తున్నారు. ఆదివారం 754 వ రోజు కీర్తిశేషులు చీమకుర్తి వెంకట్రామయ్య యొక్క జ్ఞాపకార్థం వారి కుటుంబ నిరుపేదలకు ఉచితంగా భోజనం అందించారు.పట్టణంలోని యానాది కాలనీలో భరతమాత అన్నప్రసాద వితరణ పథకంలొ పట్టణానికి చెందిన కీర్తిశేషులు చీమకుర్తి వెంకట్రామయ్య జ్ఞాపకార్థం సందర్భంగా వీరి పవిత్ర వీరి కుమారుడు చీమకుర్తి భాస్కరరావు ధర్మపత్ని శివ పార్వతి ఆర్థిక సహాయంతో నిరుపేదలకు ఉచితంగా భోజనం అందించటం జరిగింది. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనాటి దాతలకు మరియు వారి కుటుంబ సభ్యులకు మరియు ఈనాటి కార్యక్రమంలో సేవలు అందించిన దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు తదితరులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## 21 నుండి జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో
### – డీఎంహెచ్ ఓ విజయలక్ష్మి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఈనెల 21వ తేదీ జిల్లా వ్యాప్తంగా ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ విజయలక్ష్మి వివరించారు. దీనికి సిద్ధమయ్యేలా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కోల్డ్ చైన్ పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. అంగవైకల్యం దరిచేరకుండా.. పసి పిల్లల నిండు జీవితానికి రెండు పోలియో మందు చుక్కలు వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే.విజయ లక్ష్మి కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖకార్యాలయం మీటింగ్ హాల్లో శనివారం పల్స్ పోలియో నిర్వహణపై వైద్య సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఏ శ్రావణ్బాబు అధ్యక్షత వహించారు. నేషనల్ హెల్త్ మిషన్ డీపీఎంవో డాక్టర్ కే.సుజాత మాట్లాడుతూ ప్రతి ఫార్మసీ అధికారి తప్పనిసరిగా తమకు కేటాయించిన సమయాల్లో పీహెచ్సీ, యూపీహెచ్సీలో అందుబాట్లో ఉండాలని తెలిపారు.

## కాల్వలో పడి వృద్ధురాలు మృతి

**తెనాలి, మేజర్ న్యూస్ :** కాల్వలో పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన తెనాలిలో ఆదివారం చోటుచేసుకుంది. పట్టణంలోని చెంచుపేటకి చెందిన లక్ష్మమ్మ (87) వార్ఫ్ రోడ్డులో ప్రమాదవశాత్తు కాల్వలో పడి మృతిచెందింది. త్రీ టౌన్ ఎస్ఐ నక్కా ప్రకాశరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సహజీవనం చేస్తున్న వ్యక్తి మోసం చేశాడని ఫిర్యాదు

**తెనాలి, మేజర్ న్యూస్ :** సహజీవనం చేస్తున్న వ్యక్తి మోసం చేశాడని మహిళ ఫిర్యాదు చేసింది. చెంచుపేటకు చెందిన నాంచారమ్మ పదేళ్లుగా లైన్ మ్యాన్ గా పని చేస్తున్న గోపితో సహజీవనం చేస్తోంది. తన దగ్గర డబ్బు బంగారం తీసుకుని మోసం చేశాడని నాంచారమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ కరిముల్లా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయస్థాయి ఫుట్బాల్ గేమ్స్ కు సెలెక్ట్ అయిన తాడి బోయిన శ్రీ లక్ష్మీ యాదవ్




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** శనగల ప్రమీల జూనియర్ కాలేజీ నంబూరు విద్యార్థిని శ్రీలక్ష్మి జాతీయస్థాయి ఫుట్బాల్ గేమ్స్ కు సెలెక్ట్ అయినందుకు యాజమాన్యం అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ గేమ్స్ ఆడి నేషనల్ ఫుట్బాల్ గేమ్స్ కి సెలెక్ట్ అయిన శ్రీ లక్ష్మీ యాదవ్ గుంటూరు, పెద్దకాకాని ఉప్పలపాడు గ్రామంమట్టిలో మాణిక్యం. భవిష్యత్తులో మరెన్నో పథకాలు సాధించి అటు దేశానికి, రాష్ట్రానికి ఊరికి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో ఎవరైనా స్పాన్సర్స్ సహాయ సహకారాలు అందిస్తే సివిల్స్ కి ప్రిపేర్ అయ్యి దేశానికి సేవ చేయాలని తన లక్ష్యంగా పెట్టుకొని చదువుకుంటానని తాడి బోయిన శ్రీలక్ష్మి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇండియా నేషనల్ టీం కి సెలెక్ట్ అయ్యి, దేశానికి రాష్ట్రానికి గ్రామానికి పేరు తీసుకొస్తానని ఆత్మవిశ్వాసాన్ని పేరుకుంటున్న శ్రీలక్ష్మి కి అభినందనలు. కాలేజీ లెక్చరర్స్ రమణ నాగేశ్వరరావుగేమ్స్ ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యంగా ఫుట్బాల్ కోచ్ బ్రహ్మం ప్రోత్సాహంతో నేషనల్ కి వెళ్ళటం జరిగింది.చిరు వయసులోనే అంచలంచెలుగా ఎదుగుతుంది తాడి బోయిన శ్రీ లక్ష్మీ యాదవ్. ఉప్పలపాడు లోని జడ్పీ హైస్కూల్లో చదువుకొని హైస్కూల్ ఫస్ట్ వచ్చిన శ్రీలక్ష్మి ఇప్పుడు ఇంటర్ ఫస్టియర్ ఎస్ఎస్పీ కాలేజీ నంబూరు లో చదువుతుంది. తాడిబోయిన శ్రీలక్ష్మి బీహార్ లో జరిగిన నేషనల్ ఫుట్ బాల్ గేమ్స్ లో పాల్గొనడం జరిగింది. జూన్ లో జరిగిన వికసిత్ భారత్ ప్రేరణ ప్రోగ్రాంలో ఓడోదార్ లో పాల్గొనడం జరిగింది. నవంబర్ లో అనంతపూర్ లో జరిగిన నేషనల్ ఫుట్ బాల్ గేమ్స్ లో పాల్గొనడం జరిగింది. ఆగస్టులో జరిగిన ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్ లో పాల్గొనడం జరిగింది. డిసెంబర్ లో జరిగిన బాలల హక్కులు, బాల్య వివాహాలు సెమినార్ కు ఢిల్లీ వెళ్లి వచ్చారు. వినియోగదారుల దినోత్సవం సందర్భంగా డిబేట్ లో జోనల్లో సెకండ్ రావటం జరిగింది. జాయింట్ కలెక్టర్ చేతుల మీదగా మెమొంటో తీసుకోవడం జరిగింది. మేలో జరిగిన చత్తీస్గఢ్ ఉమెన్స్ ఫుట్బాల్ నేషనల్ గేమ్స్ లో పాల్గొనడం జరిగింది. ఉప్పలపాడు జడ్పీజీ స్కూల్ కి వచ్చిన గుంటూరు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా శ్రీ లక్ష్మి నీ అభినందించారు. జోనల్ లెవెల్ లో జరిగిన డిబేట్ లో సర్టిఫికెట్ వచ్చిన సందర్భంగా డిఈఓ చేతుల మీదుగా మెమెంటు అందుకోవటం జరిగింది. అటు ఆటల్లోనూ, సాం స్కృత కార్యక్రమాలలోనూ స్కూల్లోనూ ఫస్ట్ రావటం జరిగింది. శ్రీలక్ష్మిని తాడి బోయిన శ్రీనివాసరావు, తాడి బోయిన తాతారావు యాదవ్, గ్రామ ప్రజలు, కాలేజీ ప్రిన్సిపల్ మల్లేశ్వరి, కాలేజీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, శ్రీహరి టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు అభినందించడం జరిగింది.

# కూటమి కుతంత్రాలపై.. ప్రజా సంతకం

- కోటి సంతకాల కార్యక్రమం తో ప్రజల మధ్య వైసీపీ నేతలు
- వైద్య కళాశాల ప్రైవేటీకరణ పై వ్యక్తమవుతున్న వ్యతిరేకత
- సమన్వయకర్త భార్గవరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో 66 వేల సంతకాల సేకరణ

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** "కూటమి ప్రభుత్వ నిర్ణయాలపై ప్రజా వ్యతిరేకత మొదలైంది "అనటానికి వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చిన కోటీ సంతకాల కార్యక్రమం లో ప్రజల విశేష స్పందనే పక్కా సాక్షమని వైఎస్సార్సీపీ నేతలు పేర్కొంటున్నారు. వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ కార్యక్రమం లో ప్రజల భాగస్వామ్యంతో పాటు ఆ పార్టీ నేతలు సైతం ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉండేందుకు దోహదపడుతోంది. నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ భార్గవరెడ్డి రాజకీయాలకు కొత్త అయినా... సంతకాల కార్యక్రమం తో రోజు ఏదో గ్రామంలో పర్యటిస్తూ నాయకత్వానికి మెరుగులు దిద్దుకునేందుకు కృషి చేస్తున్నారు.

### నియోజకవర్గంలో 66 వేలకు పైగా సంతకాలు సేకరణ

నియోజకవర్గంలోని సత్తెనపల్లి పట్టణం, మండలం, ముప్పాళ్ళ,రాజుపాలెం, నకరికల్లు మండలాల్లో సమన్వయకర్త సుధీర్ భార్గవ్ రెడ్డి విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా, కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలలో కొన్ని ప్రజాభిమానం చూరగొన్నా, వైద్య కళాశాల ప్రైవేటీకరణ అంశాన్ని మాత్రం రాజకీయంగా ఉపయోగించుకునేందుకు ప్రజల్ని భాగస్వామ్యం చేసినందుకు వైయస్సార్ సీపీకి దోహదపడుతోంది. ఆ పార్టీ సామాజిక వర్గం బలంగా ఉన్న గ్రామాలలో, ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల నుంచి కోటి సంతకాల కార్యక్రమానికి స్పందన లభిస్తోంది. గత కొద్ది నెలలుగా గ్రామాల్లో పర్యటించి 66 వేలకు పైగా సంతకాలు సేకరించామని సమన్వయకర్త సుధీర్ భార్గవ్ రెడ్డి తెలిపారు.

## శాంతియుతంగా జీవించండి రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన సి ఐ, ఎస్ ఐ



**ముప్పాళ్ళ మేజర్ న్యూస్ :** రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలన్న పై అధికారుల సూచన మేరకు, సత్తెనపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్, ముప్పాళ్ళ ఎస్ఐ అనిల్ సిబ్బంది రౌడీ షీటర్ లను పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆదివారం కొంతమంది ఆక్టివ్ రౌడీషీటర్ల ఇండ్లకు వెళ్లి మరీ, మరల గొడవలలో పాల్గొని కేసులు కట్టించుకొని జైలు పాలు కావద్దని ,శాంతియుతంగా జీవించాలని వారికి తెలిపారు.

# సత్తెనపల్లి లో సినిమా షూటింగ్ సందడి

### - విద్యా కేంద్రంలో బోరన్ రీ - బోరన్ సినిమా చిత్రీకరణ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** విజయ్ బంకా ఫిలిమ్స్ బ్యానర్ పై ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న **"బోరన్ రీ –బోరన్"** చిత్రంలోని క్లాస్ రూమ్ సన్నివేశాలను పట్టణంలోని విద్యా కేంద్రం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆదివారం చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఫిలిం డైరెక్టర్ బంకా విజయ్ మాట్లాడుతూ పిడుగురాళ్ల కు చెందిన వంగూరి జాన్ ఉపాధ్యాయునిగా చేసిన నటన విద్యార్థులను కడుపుబ్బ నవ్వించి హాస్యాన్ని పండించిందని అన్నారు. జూనియర్ రాజశేఖర్ గా పేరుందిన అబ్బూరు గ్రామానికి చెందిన మల్లవరపు రమేష్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించారని తెలిపారు. పట్టణానికి చెందిన ప్రముఖ రంగస్థల నటులు జొన్నలగడ్డ రత్నరాజు ఈ చిత్రంలో అభ్యుదయ న్యాయవాది పాత్రలో నటించారని అన్నారు. వర్ధమాన సినీ నటులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు 100 ఇటుక బట్టీల ఓనర్ గా అహంకారంతో కూడిన పాత్రలో నటించి మెప్పించారని వివరించారు. ఇటీవల నకరికల్లు మండలం గుల్లపల్లి ఇటుక బట్టీల ప్రాంతంలో కొన్ని అద్భుతమైన సన్నివేశాలను చిత్రీకరించామని పిడుగురాళ్ళ కు చెందిన సినీ నటులు రామకోటయ్య ఎంతో శ్రమకోర్చి పోటీపడి నటించారన్నారు. తాను ఎంతో ప్రతిష్టాత్మకంగా తన డైరెక్షన్ లో ఎక్కడ రాజీ పడకుండా నిర్మాతగా, దర్శకుడిగా, కదా రచయితగా మ్యూజిక్ డైరెక్టర్ గా, గ్రాఫిక్స్, ఎడిటర్ గా, సాంగు, డైలాగు రచయితగా, డి ఓ పి గా అన్ని తానై నిర్మిస్తున్న "బోరన్ – రీ బోరన్" అనే డెమో ఫిలిం తనకు మంచి పేరు తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన సంవత్సర కానుక గా జనవరి 2026 లో ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. పల్నాడు ప్రాంతంలోని కళాకారులను ఎంపిక చేసుకోవడం జరిగిందని తాను ఎంపిక చేసుకున్న నటులు ఎవరికివారు పోటీపడి నటించారని అన్నారు. జనవరి నెలలో ఈ ఫిలిం ప్రేక్షకుల ముందుకు రానుందని, ఆలోచింప చేసే చిత్రంగా నిలుస్తుందని, ప్రేక్షక దేవుళ్ళు ఆదరించాలని కోరారు. క్లాస్ రూమ్ సన్నివేశాలను చిత్రీకరించుకునేందుకు అవకాశం కల్పించి ప్రోత్సహించిన విద్యా కేంద్రం ఇంగ్లీష్ మేడం స్కూల్ డైరెక్టర్ దివ్యకోలువెంకటేశ్వరరావుకి, హెడ్మాస్టర్ నారాయణకి, ఉపాధ్యాయినులకు, విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.